بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 7

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

13 ఫిబ్రవరి 2020, 18 జమాదిఉస్సాని 1441, హి.ఖ, 13 తబ్లీఘ్ 1399, హి.శ.

**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

وَلَا تَحۡسَبَنَّ الَّذِیۡنَ قُتِلُوۡا
فِیۡ سَبِیۡلِ اللّٰہِ اَمۡوَاتًا ؕ
بَلۡ اَحۡیَآءٌ عِنۡدَ رَبِّہِمۡ یُرۡزَقُوۡنَ ۙ○

"అల్లాహ్ ఆశయము కొరకు నిహతులైన వారిని మృతులని తలచకుము. (వారు ) బ్రతికే యున్నారు. వారికి వారి ప్రభువు వద్ద ఆహారము నొసంగ బడుచున్నది. '

(ఆలే ఇమ్రాన్: 170)

**ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును.**
**ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు.**

فرزند دلبند گرامی ارجمند مَظۡھَرُ الۡاَوَّلِ وَالۡاٰخِرِ ۔ مَظۡھَرُ الۡحَقِّ وَ الۡعُلَاءِ کَاَنَّ اللّٰہَ نَزَلَ مِنَ السَّمَاءِ

**భవిష్యవాణి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్.**

### భవిష్యవాణి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఫిబ్రవరి 20, 1886 నాడు ఒక కర పత్రమును ప్రచురింపజేసిరి. అందులో "ముస్లిహ్ మౌవూద్" ను గూర్చి ఒక వైభవోపేతమైన భవిష్యవాణిని ఇట్లు ప్రస్తావించిరి.

" సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُہٗ وَعَزَّ اِسۡمُہٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్ధుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. مَظۡھَرُ الۡاَوَّلِ وَالۡاٰخِرِ ۔ مَظۡھَرُ الۡحَقِّ وَ الۡعُلَاءِ کَاَنَّ اللّٰہَ نَزَلَ مِنَ السَّمَاءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అంఢ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. (وَکَانَ اَمۡرًا مَّقۡضِیًّا) అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును.

**(మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**(గత సంచిక తరువాత)** దుఆ కేవలం నోటి వృధా మాటలని భావించకండి. దుఆ ఒక మరణం వంటిది, దాని తర్వాతే సత్య జీవము లభిస్తుంది. దుఆ ఒక అయస్కాంత గుణాన్ని కల్గి ఉండి, అది అనుగ్రహాన్ని మరియు కారుణ్యాన్ని తన వైపు ఆకర్షిస్తుంది." (మల్ఫూజాత్. సం॥ 5, పేజి: 399-400)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహిసల్లం గారి దుఆల ప్రభావం, వాటి ద్వారా వారు (స.అ.స) తీసుకువచ్చిన విప్లవంను గుర్చి న్యాయబద్ధుడైన, ధర్మబద్ధుడైన ఈ కాలపు ఇమామ్ ఇలా తెల్పినారు:- "అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటణ జరిగింది. లక్షల మృతులు కొన్ని రోజుల్లోనే పునరుజ్జీవాన్ని పొందారు. తరతరాల మార్గభ్రష్టులు దైవాంశ సంభూతులుగా మారినారు. మరియు కళ్ళు లేని అంధులు తిరిగి చూడగలిగినారు, మూగవారి నాలుకల నుండి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంతవరకు ఏ కన్నూ చూడలేదు, ఏ చెవి వినలేదు. ఆ విచిత్రమేమిటో మీకు తెలుసా?. అది అల్లాహ్‌లో లీనమైపోయిన ఒక భక్తుని చీకటి దుఆలు. అవే ప్రపంచంలో ఒక విప్లవాన్ని తెచ్చాయి. మరియు ఈ నిరక్షరాస్యునికి, నిస్సహాయునికి అసాధ్యమనుకున్న చమత్కారాలను చేసి చూపినాయి. అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మదిన్ వ ఆలి ముహమ్మదిన్........దుఆల ప్రభావం నీరు, నిప్పుల ప్రభావం కంటే కూడా అధికంగా ఉంటుందని, దుఆల్లో గల మహాద్భుత ప్రభావం భౌతిక ప్రపంచంలో ఇంకెక్కడ లేదని నేను నా స్వానుభవం ద్వారా గమనించాను" (రూహానీ ఖజాయిన్, సం॥:6, పేజి:10-11)

**మరో చోట ఇలా సెలవిచ్చారు;-** "స్వానుభవం తర్వాత, అనుగ్రహం ద్వారా పెంపొందే దుఆలో ప్రత్యేకమైన మాధుర్యం ఉంటుంది. నాశనంచేసే సాధనం అది. భస్మంచేసే అగ్ని అది. కారుణ్యాన్ని ఆకర్షించే అయస్కాంత శక్తి అది. అది మరణమే కానీ తుదకు జీవితాన్ని ప్రసాదిస్తుంది... ప్రతీ నష్టము దీనితోనే ఆగిపోతుంది, ప్రతి విషం దీనితోనే ఔషదంగా మారుతుంది. దుఆలు చేస్తూ అలసిపోని ఖైదీలకు శుభాకాంక్షలు, ఎందుకంటే వారు ఒక నాడు విడుదల పొందుతారు. దుఆలు చేస్తూ విసుగుచెందని అంధులకు శుభాకాంక్షలు ఎందుకంటే వారు ఒక నాడు చూస్తారు. సమాధుల్లో పడి ఉండి అల్లాహ్‌తో సహాయాన్ని కోరేవారికి శుభాకాంక్షలు, ఎందుకంటే వారు ఒక నాడు సమాధుల నుండి బయటికి తీయబడుతారు. దుఆలు చేస్తూ అలసిపోని మీకు శుభాకాంక్షలు, మీ ఆత్మ దుఆ కొరకు కరిగి, మీ కన్ను కన్నీరు కార్చుతుంది మరియు మీ హృదయాల్లో ఒక అగ్నిని పుట్టిస్తుంది. మీరు ఒంటరితనాన్ని ఆస్వాదించేందుకై చీకటి గదుల్లోకి, నిర్మానుష్య అడవుల్లోకి తీసుకెళ్ళి మిమ్ము పిచ్చివాణ్ణి, నిస్సహాయుణ్ణి చేస్తుంది. ఎందుకంటే.. తుదకు మీపై దయచూప బడుతుంది. మేము ఏ దైవం వైపుకైతే ఆహ్వానిస్తున్నామో, ఆ దైవం... అత్యంత దయామయుడు, పరమకారుణ్యమూర్తి, బిడియము గలవాడు, విశ్వసనీయుడు, సత్యవంతుడు, నిస్సహాయులపై దయచూపువాడు, కావున ఆయన మీపై దయ చూపుట కొరకు మీరు కూడ విశ్వసనీయులై, పూర్తినిష్ఠా, స్వచ్ఛతతో దుఆలు చేయండి..... దైవం (అల్లాహ్) దుఆ చేయువారి కొరకు చమత్కారాలను చూపుతాడు, అడిగేవారికి అద్భుతమైన వరాలను ప్రసాదిస్తాడు. దైవం నుండే దుఆ వస్తుంది మరియు దైవం వైపుకే వెళ్ళుతుంది. దుఆల ద్వారా దైవం మీ ప్రాణంకంటే కూడ దగ్గరవుతాడు. దుఆ యొక్క మొదటి వరం ఏమిటంటే... మనిషిలో గొప్పమార్పు వస్తుంది. ఈ మార్పుతో దైవం తన లక్షణాల్లోను మార్పుచేస్తాడు, వాస్తవానికి దైవ లక్షణాలు అపరివర్తనమైనవి అయినప్పటికీ, మార్పు చెందిన వానికై ఆయన ప్రత్యేక ప్రకాశం లభిస్తుంది. ప్రపంచం దానిని ఎరుగదు..... దుఆ ఒక అమోఘమైన ఔషధము, అది మట్టిపాత్రను సైతం రసాయనంగా మారుస్తుంది, అంతర్మలినాల్నీ కడిగేసే నీరు అది. అటువంటి దుఆలతోనే ఆత్మ కరిగి, నీటివలే ప్రవహించి దైవ ఆస్థానంలో పడుతుంది"

(లెక్చర్ సియాల్కోట్, రూహానీ ఖజాయిన్, సంపుటి-20, పుట-220)

దుఆ యొక్క వాస్తవికత ఏమిటి.? అందుకు ఏ ఏ సాధనాలు కావాలి.?దుఆలు స్వీకరించబడాలంటే ఏం చెయ్యాలి.? మరియు సత్యమైన దైవభక్తుల అనుభవం ఏమిటి?. అనే విషయాల గురించి వారు (అ.స) మరో చోట ఇలా తెల్పినారు:- "దుఆ చేయువాడు మృత్యువు సమీపంనకు చేరనంత వరకు అల్లాహ్ వాని దుఆ వినడు. (నిజమైన) దుఆ చెయ్యడం చాలా కష్టమైన పని, కానీ ప్రజలు ఈ వాస్తవాన్ని ఎరుగరు. మేము ఫలానా విషయం గురించి దుఆ చేశాము కానీ అది ఎలాంటి ప్రభావం చూపలేదని ఉత్తరాలు రాస్తారు. ఇలా అల్లాహ్‌తో నిరాశ చెందుతారు. అయితే దుఆలకు కావలసిన సామాగ్రిలేనంత వరకు అది ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదన్న విషయాన్ని వారు ఎరుగరు .......దుఆకు కావలిసిన సామాగ్రి ఏమిటంటే! హృదయం అల్లాహ్ ఆస్థానంలో కరిగి, ఆత్మ నీటివలె ఆయన ఎదుట పడడమే దీని యొక్క నిజమైన సామాగ్రి. కలత, సహనంతో చేసే ఇటువంటి దుఆయే స్వీకరించబడుతుందని ఆశించవచ్చు." (మల్ఫూజాత్- సం॥: 5, పుట: 93)

మరో చోట ఇలా తెల్పినారు:- "దుఆల్లో చాలా ప్రభావం కలదనీ, అది ఎండు పుల్లను కూడా పచ్చగా చేస్తుందని మరియు మృతున్ని కూడ బ్రతికిస్తుందని నా సంపూర్ణ విశ్వాసము." (మల్ఫూజాత్, సంపుటి: 3, పేజి: 10)

**గౌరవ శ్రోతలారా!** మన ప్రస్తుత ఇమామ్ **హజ్రత్ ఖలీఫతుల్ (ఐదవ ఖలీఫా) మసీహుల్ ఖామిస్** అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖలీఫాగా ఎన్నుకోబడిన నాటినుండే జమాత్‌ను దుఆల పై దృష్టి పెట్టమని తెలుపుతూ మొదటి సారిగా జమాత్ సభ్యులకు ఇలా ఉపదేశించారు:- "ఇప్పుడు నేను జమాత్ సభ్యులను ఒక్కటే కోరుతున్నాను. అది ఈ రోజుల్లో దుఆలు చెయ్యండి, దుఆలు చెయ్యండి, అత్యధికంగా దుఆలు చెయ్యండి." (అల్ ఫజల్ ఇంటర్నేషనల్-28-ఏప్రెల్- 2003)

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా** మరో చోట ఇలా తెల్పినారు:- "ఇది చివరి (వారి) కాలము, ఇందులోనే ఇస్లాంకు విజయాలు లభించవలసి ఉంది. కానీ ఆ విజయాలు ఖడ్గాలతోనో, తుపాకులతోనో మరియు తోపుల ద్వారానో కాకుండా దుఆల ద్వారానే లభిస్తాయని మనందరికీ తెలుసు." (ఆదర్శమూర్తి హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) చిత్రపటాల వాస్తవికత: పేజి: 72)

ఈ విధంగా నేడు దుఆకు చాలా విశిష్టత కలదు. దాని ద్వారానే అల్లాహ్ సామీప్యత, సహాయ, సహకారాలు లభిస్తాయన్న విషయాన్ని జమాత్ సభ్యులందరూ గుర్తుంచుకోవాలి. మన సకల కష్టాలనూ, ఆపదలనూ, దూరం చేసేది మరియు అల్లాహ్ తాలా దయను, కారుణ్యాన్ని ఆకర్షించేవి నమాజ్ మరియు దుఆలు మాత్రమేనని గమనించాలి.

**గౌరవ శ్రోతలారా!** చివరిగా జమాత్ సభ్యులను దుఆల పై దృష్టి పెట్టాలని తెల్పుతూ హజ్రత్ ఖలీఫతుల్ (ఐదవ ఖలీఫా) మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ వివరించిన ఒక ఉపదేశాన్ని మీ ముందుంచి నా ఈ ఉపన్యాసాన్ని ముగిస్తాను. వారు ఇలా ఉపదేశించారు:- "దుఆ ప్రార్థనకు మూలము, సాఫల్యానికి మెట్టు, సర్వ ఆపదల విముక్తికి తాళపుచెవి. ఒక అహ్మదియునికి ఇతరులపై గల ప్రత్యేకత ఏమిటంటే.... అల్లాహ్ తాలా పై ఇతరులకు లేని అపారమైన నమ్మకము, విశ్వాసము వారికి కలదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ను విశ్వసించినందు వల్లనే మనకు ఈ సంపద లభించింది. అందుకు మనం అదృష్టవంతులము. అందువల్ల బాల్యం నుండే దుఆ చేసే అలవాటు చేసుకోండి. మీ చిన్నా, పెద్ద ప్రతీ అవసరాన్ని అల్లాహ్‌తోనే కోరుకోండి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా సెలవిచ్చారు:- "నిజమైన ప్రధాత అల్లాహుయే, కావున మీ ప్రతీ అవసరాన్ని నిర్మొహమాటంగా ఆయన్నే అర్థించండి. ఎక్కువగా దుఆలు చేసేవాడే నిజమైన దైవభక్తుడు. ఒక భిక్షగాడు ప్రతి రోజు ఒక పిసినారి ఇంటి ముందు నిలబడి యాచిస్తే, ఏదో ఒక రోజు ఆ పిసినారి సిగ్గుపడి వానికి ఏదైనా ఇస్తాడు. అలాంటిది అపారదయామయుడైన అల్లాహ్‌ను అర్థించేవాడు ఎందుకు పొందలేడు.? అర్థించేవాడు ఏదో ఒకరోజు ఖచ్చితముగా పొందుతాడు. (తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స), సం॥: 4, పేజి: 69). కావున తరచుగా దుఆలు చెయ్యండి. ఇస్లాం, అహ్మదియ్య సంఘ విజయం కొరకు దుఆలు చెయ్యండి. ప్రపంచ శాంతి స్థాపనకు దుఆలు చెయ్యండి. ప్రపంచ అహ్మదీయులందరి కొరకు దుఆలు చెయ్యండి. మీ యొక్క ధార్మిక, ప్రాపంచిక సాఫల్యం మరియు ఆధ్యాత్మిక ప్రగతి, ఆత్మ సంస్కరణ కొరకు దుఆలు చెయ్యండి. వాస్తవంగా దుఆలే మన ఆయుధాలు, ఒక సంఘముగా మనము వీటిద్వారానే అభివృద్ధి చెందుతాము. వీటి ద్వారానే మన వ్యక్తిగత అవసరాలు కూడా తీరుతాయి." (ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్ వార్షిక ఇజ్తిమా 2013, సందేశం)

హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) భవిష్యవాణి ప్రకారం అవతరించిన ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించిన మనము, మన నమాజుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, దుఆలపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది. కావున అల్లాహ్ తాలా మనందరికి నమాజులు, దుఆలు చేస్తూ మన ఇహ, పరలోకాలను సాఫల్యం చేసుకొనే అదృష్టాన్ని, అవకాశాన్ని కల్పించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపే సౌభాగ్యాన్ని ప్రసాదించుగాక!! **(ఆమీన్)**

# జుమా ప్రసంగము

గత ఖుత్బా కంటే ముందటి ఖుత్బాలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన కొనసాగు చుండెను. వారి ప్రస్తావనలోని కొన్ని విషయములు మిగిలి యుండెను. కావున నేడు కూడ వారిని గూర్చియే ప్రస్తావింతును.

బనూ ఖురైజాతో జరిగిన యుద్ధ సమయంలో హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) చాలా ఒంటెలపై ఖర్జూర ఫలములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానుల కొరకు పంపిరి. ఆ ఖర్జూరములే వారందరికి భోజనము. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూరములు ఎంతో రుచికరమైన ఆహారమని కొనియాడిరి.

ఓ అబూసుఫ్యాన్! సాద్ చెప్పినది తప్పు. నేడు కరుణామయ దినము. నేడు అల్లాహ్ తఆలా ఖురైష్‌నకు, ఖానా కాబాకు గౌరవము ప్రసాదించును. అనంతరం వారొక వ్యక్తిని సాద్ వద్దకు పంపి తమ జెండా తమ కుమారుడైన ఖైస్‌కు ఇచ్చివేయుము. అతడు నీ బదులు అన్సార్ బృందమునకు నాయకత్వము వహించునని రాయబారంను పంపిరి. ఇలా హుజూర్ (స) మక్కా వారిని కూడ సంతోషపరచిరి. అన్సార్ హృదయ ములకు గాయము కలగకుండా కూడ చూచిరి.

హునైన్ యుద్ధమునకు హువాజన్ యుద్ధమనే మరొక పేరు గలదు. మక్కా నుండి 30 మైళ్ళ దూరంలో మక్కా మరియు తాయిఫ్‌ల మధ్య ఉన్నటు వంటి ఒక లోయ ప్రాంతాన్ని హునైన్ అంటారు. హునైన్ యుద్ధము హిజ్రి 8వ సం॥ షవ్వాల్‌లో మక్కా విజయము తర్వాత జరిగింది. ఆ యుద్ధములో లభించిన శత్రు సామాగ్రిని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లలో పంచి పెట్టిరి. ఈ విషయము అన్సార్‌ల హృదయాలను గాయపర్చింది.

ఓ అన్సార్ తెగస్తులారా! మీకు ధనము లభించలేదని మీకు కొంత మేరకు అసంతృప్తి కలిగినట్లు నాకు వార్తలందినవి. నేను మీ వద్దకు వచ్చినప్పుడు మీరు మూర్ఖత్వంలో లేరా? అల్లాహ్ తాలా మీకు నా ద్వారా మార్గదర్శకం చేయలేదా?. మీరు ఆర్థికముగా వెనుకబడిలేరా? అల్లాహ్ తాలా మీమ్ములను సంపన్నులుగా మార్చలేదా?. పరస్పరం మీరు శత్రుత్వంను కల్గి ఉండేవారు కాదా? కాని అల్లాహ్ తాలాయే మీ హృదయాలలో ప్రేమాభిమానాలను నింపలేదా?. అందుకు వారందరు ఎందుకు కాదు? అని సమాధానమిచ్చిరి. అల్లాహ్ మరియు అతని ప్రవక్త అధికముగా ఉపకారం చేయువారు. గొప్పవారు అని సమాధానమిచ్చిరి.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వారి కుమార్తె నా కుమారుడు చివరి క్షణాలలో ఉన్నాడు, కావున రాగలరని కబురు పంపిరి. అందుకు హుజూర్ (స) అల్లాహ్ తీసుకొనునది అల్లాహ్‌దే అగును, అతడు అనుగ్రహించునది కూడ అల్లాహ్‌దే అగును, ప్రతి అంశానికి అతని వద్ద ఒక నిర్ణయిత సమయం గలదు, కావున సంయమనంను పాటించుము, దేవుని ప్రీతిని కోరుమని సమాధానమిచ్చి పంపిరి.

అన్సార్ కుటుంబీకులలో ఉత్తమమైన వారు బనూ నజ్జార్, తరువాత బనూ అబ్దుషహల్, మరల బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్, మరల బనూ సఅద, ఆ తరువాత అన్సార్‌లకు చెందిన ఇతర కుటుంబీకులందరు అని తెలిపిరి.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇట్లనిరి. ఫలానా తెగవారి దానములను పర్యవేక్షించుము. కాని ప్రళయ దినమున నీ భుజమున బలిష్టమైన ఒంటెను మోయు పరిస్థితిని తెచ్చుకొనకుము. అది ప్రళయ దినమున రోధించకుండా చూచుకొనుము. అందుకు సఅద్ బిన్ ఉబాదాహ్ (రజి) ఇట్లనిరి. అలా అయినచో ఈ బాధ్యతను మరొకిరికి అప్పగించండి. ఫలితముగా హుజూర్ (స) ఆ బాధ్యతను వారికి అప్పగించలేదు.

"అన్సార్‌లో ప్రసిద్ధి చెందిన హుఫ్ఫాజ్‌ల పేర్లు ఈ విధముగా గలవు: ఉబాదాహ్ బిన్ సామత్ (రజి), ముఆజ్ (రజి), ముజమ్మిఉ బిన్ హారిస్ (రజి), ఫజాలా బిన్ ఉబైదహ్ (రజి), మస్లమ బిన్ ముఖల్లద్ (రజి), అబూ దర్దా (రజి), అబూ జైద్ (రజి), జైద్ బిన్ సాబిత్ (రజి), ఉబై బిన్ కాఅబ్ (రజి), హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి), ఉమ్మే వరఖా (రజి). " అనుచరులలో అనేకులు పవిత్ర ఖుర్ఆన్ ఖంఠస్తులు" అని చరిత్రలో వ్రాసియున్నది.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ.10 జనవరి 2020 ( 10 సులహ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత జుమా ప్రసంగంలో నేను వఖ్ఫె జదీద్ నూతన సంవత్సర ప్రకటనలో భాగంగా వివిధ దేశముల స్థానములను తెలుపుతు ఇంగ్లాండ్‌లోని జమాఅత్‌లలో వఖ్ఫె జదీద్ చందా వసూలులో ఇస్లామాబాద్ మొదటి స్థానములో నిలిచెనని నేను తెలిపితిని. కాని ఆ సమీక్షలో తప్పు దొర్లినదనే విషయం తరువాత తెలిసింది. మొదటి స్థానములో ఆల్డర్ షా జమాఅత్ నిలువగా ద్వితీయ స్థానములో ఇస్లామాద్ నిలిచినది. ఇలా ఎందుకు జరిగింది?, ఏ కారణం చేత జరిగింది? అనే వివరణలోకి నేను వెళ్ళాలనుకోవడం లేదు. కాని ఈ విషయమును తప్పక సరిచేయవలసి యుండెను. కావున నేను మొదట ఈ విషయమును ప్రస్తావించాను.

ఆల్డర్ షా జమాఅత్ అల్లాహ్ తఆలా కృపానుసారము పెద్ద పెద్ద త్యాగములు సమర్పిస్తున్నది. ప్రత్యేకంగా కొందరు స్త్రీలు ఎలా త్యాగములు సమర్పిస్తున్నారు అనే విషయమును నాకు సదర్ లజ్న ఆల్డర్ షా తెలిపారు. నిజముగానే వారి త్యాగ స్ఫూర్తి ఆదర్శవంతముగా వున్నది. అల్లాహ్ తఆలా వారి ధనము, కుటుంబములో శుభములు కలిగించుగాక! ధనికులు కూడ ఆలోచించుటకు, వారు కూడ ఈ త్యాగ స్ఫూర్తిని అర్థము చేసుకొనుటకు నేను గత ఖుత్బాలో అధికంగా పేద దేశముల, పేద దేశస్తుల త్యాగముల సంఘటనలను ప్రస్తావించాను. వాస్తవానికి అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ అభివృద్ధి చెందిన దేశముల లో సైతం చాలా మంది తమ ప్రాపంచిక అవసరములను విడనాడి త్యాగములు చేస్తున్నారు. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా ఇంగ్లాండ్‌కు చెందిన జమాఅత్‌లలో ఆల్డర్ షా జమాఅత్ మొదటి స్థానములో నిలిచినది.

ఇప్పుడు నేను నేటి ఖుత్బా అంశమును ప్రస్తావింతును. గత ఖుత్బా కంటే ముందటి ఖుత్బాలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన కొనసాగు చుండెను. వారి ప్రస్తావనలోని కొన్ని విషయములు మిగిలి యుండెను. కావున నేడు కూడ వారిని గూర్చియే ప్రస్తావింతును. కాని ఇచట కూడ ఒక సవరణ చేయవలసి వున్నది. ఒక ఆధారంను గూర్చి అనుమానం కల్గింది. కాని నేను ఆ విషయమును గూర్చి ప్రస్తావించలేదు, కాని మన పరిశోధన బృంద సభ్యులే ఈ విషయాన్ని గ్రహించి అట్టి ఆధారమును సరిచేసి పంపించారు. ఫలితముగా నాకు కల్గిన అనుమానం కూడ దూరమైంది. మొత్తానికి అల్లాహ్ తాలా కృపానుసారం వీరు ఎంతో కష్టపడి ఆధారాలను సేకరిస్తుంటారు, కాని అప్పుడప్పుడు త్వరలో పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఇతర అనుచరులతో పోలి ఉన్న ఆధారాలను సేకరిస్తుంటారు. కొన్ని సార్లు అరబి పదాల సరైన భావాలను అర్థం చేసుకోకపోవడం వలన కూడ ఇలాంటి పొరపాట్లు జరుగుతుంటాయి. వాస్తవం కనుమరుగు అవుతుంది. కావున నేను ముందు తెల్పినట్లుగా నేడు వారే స్వయముగా ఆ ఆధారమును సవరించి పంపించడం జరిగింది. ఆ

సవరణను నేను మొదట ప్రస్తావించెదను. తర్వాత మిగతా విషయములు తెలుపుతాను.

27 డిసంబర్ జుమా ప్రసంగంలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ పరిచయములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాద్ (రజి) మరియు మక్కా నుండి మదీనా వచ్చినటువంటి హజ్రత్ తులైబ్ బిన్ ఉమైర్‌ల మధ్య సోదరభావంను నెలకొల్పినారని చెప్పడం జరిగింది. అదే విధముగా ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారం హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ మరియు మక్కా నుండి వలస వచ్చిన హజ్రత్ అబూజర్ ఘఫ్ఫారి మధ్య రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదర భావము నెలకొల్పినట్లు గలదు. కాని కొందరు ఈ విషయములో విభేదము తెలుపుతారు. వఖ్ది పైన తెలిపిన విషయాన్ని ఖండించారు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదర భావంను బదర్ యుద్ధం కంటే ముందే అనుచరుల మధ్యలో నెలకొల్పినారు. ఆ సమయంలో అబూ జర్ ఘఫ్ఫారి (రజి) మదీనాలో నివసించ లేదు. అనగా అప్పటి వరకు వారు మదీనాకు వలస చేయలేదు. పైగా అబూజర్ ఘఫ్ఫార్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధాలలో కూడ వీరు పాల్గొనలేదు. ఈ యుద్ధముల తరువాత వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిరి. ఇది ఇబ్నే ఇస్‌హాఖ్ గారి సాక్ష్యం. కావున మొత్తానికి నేను ముందు తెల్పినది సరికాదు. సోదరభావంను హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూ బిన్ ఖునైస్ (రజి) తో కుదర్చడం జరిగింది. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 5, పుట 258, మున్జిర్ బిన్ అమ్రూ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ఏ పుస్తకము నుండి ఈ విషయము సేకరించబడెనో అక్కడ వారితో పాటు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన కూడ యుండెనని రీసర్చ్ సెల్ వారే స్వయముగా అంగీకరించారు. రీసర్చ్ సెల్ తరపున పొరపాటుగా ఈ విషయము హజ్రత్ సాద్‌తో కలిపి పంపబడెను. వాస్తవానికి ఈ సోదర భావన ప్రస్తావన హజ్రత్ మున్జిర్ బిన్ అమర్‌నకు చెందినది. ఈ విషయమును నేను గత సంవత్సరం 25 జనవరి ఖుత్బాలో వివరంగా ప్రస్తావించి వుంటిని. ఈ విషయము ను కూడ సవరించ వలసి యుండెను. ఇప్పుడు తర్వాతి విషయములను ప్రస్తావిస్తున్నాను.

ఖందక్ సంఘటన సంభవించినప్పుడు రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఘత్ఫాన్ ప్రజలను తిరిగి తీసుకొని పోయినచో అయీనా బిన్ హిస్‌న్‌నకు మదీనాలోని మూడవ భాగము ఖర్జూరములు ఇచ్చుటకు ప్రతిపాదన చేయుట గురించి ఆలోచిస్తుండిరి. ఇతరులను పిలువకుండా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను పిలిచి సలహా అడిగిరి. అందుకు వారిరువురు ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఒకవేళ ఇలా నడుచుకొమ్మని మీకు అల్లాహ్ తాలా ఆదేశించినచో అలానే తప్పకుండా నడుచుకోండి. ఒకవేళ అలాంటి ఏ ఆదేశం లేనిచో దేవుని ప్రమాణం! వారికి ఖడ్గాలు తప్ప మేము ఏమి ఇవ్వలేమని తెల్పిరి. అనగా మేము మా హక్కులను తప్పక తీసుకుంటాము. పైగా వారు చూపిన దాంభికానికి, వాగ్దాన కళంకానికి వారికి విధించబడే శిక్ష వారికి విదించవలెనని తెల్పిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు, ఇది కేవలం నా అభిప్రాయమని , అందుకే నేను మీ ఇరువురిని సంప్రదిస్తున్నాని సమాధానము నిచ్చిరి. అందుకు మరల వారు ఇరువురు ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! వారు మూర్ఖత్వపు కాలంలో కూడ మాతోఇలాంటి కోరిక కోరలేదు. అలాంటిది నేడు వారు ఇలా ఎందుకు కోరుకునెదరు? అని ప్రశ్నించిరి. వాస్తవానికి అల్లాహ్ తాలా మీ ద్వారా మాకు సన్మార్గమును చూపినాడు. అనగా గతంలో వారితో ఎలా వ్యవహరించబడు చుండెనో నేడు కూడ వారు అలాగే వ్యవహరించబడుదురు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధానం పట్ల సంతృప్తిని వ్యక్త పర్చిరి. (ఉసదుల్ ఘాభా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 442, సఅద్ బిన్ ఉబాదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ , 2003)

దీని వివరణ ఖందక్ యుద్ధ సంఘటనలలో భాగంగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ''ఆ రోజులు ముస్లిములకు చాలా కష్టతరమైనవి, ఇబ్బందికరంగా, ప్రమాదముతో కూడినవై వుండెను. ముట్టడి చేసిన రోజులు గడుస్తున్న కొద్ది ముస్లిముల శక్తి బలహీన పడుతుండెను. వారి హృదయములు విశ్వాసము, విధేయతతో నిండి ఉనప్పటికి శరీరము ప్రాకృతిక విధానమును అనుసరించును. అనగా శారీరక అవసరాలు, విశ్రాంతి, భోజనం వంటివి. ముట్టడి పెరుగుచుండెను. ఫలితముగా విశ్రాంతి లేకుండ పోవుచుండెను. సరియైన మోతాదులో ఆహారము కూడ లభించడం లేకుండెను. కావున అలసట కలుగు తుండెను. బలహీనత ఏర్పడుచుండెను. తద్వారా శరీరము సహజంగానే శక్తిహీనతకు గురగుతుండెను. కావున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పరిస్థితులను గమనిస్తూ అన్సార్ నాయకులు హజ్రత్ సాద్ బిన్ మఆజ్, సాద్ బిన్ ఉబాదహ్‌ను పిలిపించుకొని వారికి ముసల్మానుల మరియు బలహీనుల పరిస్థితులను వివరించి ఇప్పుడున్న పరిస్థితులలో మనము చేయవలసి నదేమిటి అని వారిని సలహా అడిగిరి. అంతేగాకా ఒకవేళ మీరు కోరినచో మదీనా ఆదాయములోని కొంత భాగము ఘత్ఫాన్ తెగకు సమర్పించి ఈ యుద్ధమును వాయిదా వేయవచ్చును కదా అని సలహానిచ్చిరి. అప్పుడు సాద్ బిన్ మఆజ్, సాద్ బిన్ ఉబాదహ్ ఇద్దరు ముక్త కంఠముతో ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! ఈ విషయము గురించి మీకు ఆకాశవాణి అందినచో మేము అంగీకరిస్తాము. మీరు ఆనందముతో ఈ ప్రతిపాదనను ఆచరించండి. బదులుగా హుజూర్ (స) దీని గురించి నాకు ఎలాంటి దివ్యవాణి అందలేదు. మీ బాధల వలన నేను మీతో సలహా అడుగు తున్నానని సమాధానమిచ్చిరి. అప్పుడు ఆ ఇరువురు సఅద్‌లు అటులైనచో మేము అన్యారాధకులుగా వున్నప్పుడు ఏ శత్రువుకు ఏమియును ఇవ్వలేదు. అలాంటిది ఇప్పుడు మేము ముస్లిములమైనాము కావున వారికి ఇలా ఎలా ఇవ్వగలమని సమాధానమిచ్చిరి. అనగా వారి సిద్ధాంతం ప్రకారము నేడు కూడ ఆచరించబడును. ఆపై మరల వారు మేము వారికి ఖడ్గ మొన తప్ప ఏమియును ఇవ్వలేమని తెల్పిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అన్సార్ వల్లనే చింత కలుగుచుండెను. ఎందుకనగా వీరే మదీనా నిజమైన నివాసకులు. ఇతరులు కూడ అక్కడ నివాసమేర్పర్చుకున్నను ముట్టడి వ్యవధి పెరుగుచున్నందున అన్సార్‌లకు ఏమైన ఇబ్బంది కల్గుచున్నదా?, లేకా వారు అయిష్ట పడుచున్నారా? లేకా మరే విధముగానైన చింతిస్తున్నారా? అని ఆలోచించసాగిరి. బహుశా అన్సార్‌లు ఈ పరిస్థితుల వలన ఇబ్బందులకు గురగుచున్నారా? లేదా అని తెలుసు కొనుటకే హుజూర్ (స) ఈ సలహా సేకరించి యుండవచ్చును. ఒక వేళ వారు ఇబ్బంది పడుచున్నచో వారి స్థైర్యమును పెంచుటకు తగిన ఏర్పాట్లు చేయవచ్చును. కావున వారు సల్లం పూర్తి ఆనందరముతో వారి సలహాను స్వీకరించిరి, అనంతరం యుద్ధమును కొనసాగించిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ , రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) పుట 589-590)

ఖందఖ్ యుద్ధ స్థితులను గూర్చి తెలియజేస్తూ సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో బనూ ఖురైజ్‌లు చేసిన మోసాన్ని గూర్చి తెలియజేస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఇట్లు వ్రాసిరి.

“ఖందక్ యుద్ధము సందర్భమున అబూసుఫ్యాన్ ఒక ఎత్తుగడ వేసెను. యూదులైన బనూ నజీర్ నాయకుడు హుయ్యీ బిన్ అఖ్తబ్‌ను రాత్రి చీకటిలో బనూ ఖురైజ కోట వైపు వచ్చి, వారి నాయకుడు కాబ్ బిన్ అసద్‌తో కలిసి బనూ ఖురైజ్‌ను తనతో కలుపుకొనుటకు ప్రయత్నించవలెనని సూచించెను. కావున అవకాశము రాగానే హుయ్యీ బిన్ అఖ్తబ్, కాబ్ బిన్ అసద్ ఇంటికి చేరుకొనెను. మొదట్లో కాబ్ అతని మాట వినుటకు నిరాకరిస్తు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తో మేము ఒప్పందము కుదుర్చుకున్నాము. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఎల్లప్పుడు మాతో చేసిన ఒప్పందమును అతి విశ్వసనీయతతో పాటించారు, కావున నేను వారిని మోసము చేయలేనని అనెను. కాని హుయ్యీ బిన్ అఖ్తబ్ అతనికి ఉజ్వల భవిష్యత్తును చూపించి, ఇస్లాం త్వరలోనే నాశనమగును అనే నమ్మకము కలిగించెను. ఫలితముగా అతనితో ఇస్లాంను నాశనం చేయనంత వరకు మనం మదీనా వీడి వెళ్ళకూడదనే గట్టి వాగ్దానంను చేయించిరి. కావున తుదకు అతడు రాజీ పడెను. అలా బనూ ఖురైజా వారి బలం కూడ వారికి సమకూరింది. బయటి శక్తిని కూడగట్టుటకు ప్రయత్నించెను. మొదటి నుండే వారు శక్తివంతులుగా ఉన్నారు. ప్రాపంచిక శక్తి వారికి మొదటి నుండే గలదు. బనూ ఖురైజ్ వారి మోసము గురించి హుజూర్(సల్లం)కు తెలియగా హుజూర్ (స) రెండు మూడు సార్లు రహస్యముగా జుబైర్ బనిల్ అవ్వామ్ రజియల్లాహు అన్‌హును పరిస్థితులు తెలుసుకొనుటకు పంపిరి. అనంతరం అధికారికంగా ఔస్, ఖజ్రజ్ నాయకులైన సాద్ బిన్ ముఆజ్, సాద్ బిన్ ఉబాదహ్‌లతో పాటు మరికొందరు ఇతర నాయకులను ఒక బృందరూపంలో పంపిరి. వారిని

పంపుచూ ఒకవేళ పరిస్థితులు ప్రతికూలముగా ఉన్నచో ఆయా పరిస్థితులను అందరి ముందు ప్రస్తావించకుండా, వివేకంతో సమాచారమును అందించండి. ఫలితముగా ప్రజలు భయాందోళనల నుండి దూరముగా ఉండేదరని సలహానిచ్చిరి. వీరు బనూ ఖురైజ్‌ల గృహములకు చేరుకున్నాకా వారి నాయకుడు కాబ్ బిన్ అసద్ వద్దకు వెళ్ళిరి. ఆ దుష్టుడు వారితో అతి గర్వముగా మాట్లాడెను. పైగా అతని తెగవారు ఇట్లనిరి. వెళ్ళిపోండి! మాకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య ఎలాంటి ఒప్పందము లేదు. ఈ పదములు విని అనుచరుల బృందము అక్కడి నుండి లేచి వచ్చెను. సాద్ బిన్ ముఆజ్, సాద్ బిన్ ఉబాదహ్‌లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి పరిస్థితులను వివరించిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) పుట 584-585).

మొత్తానికి వారితో చేస్తున్న యుద్ధం కొనసాగించారు. వారికి విధించ వలసిన శిక్షను విధించారు. బనూ ఖురైజాతో జరిగిన యుద్ధ సమయంలో హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) చాలా ఒంటెలపై ఖర్జూర ఫలములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానుల కొరకు పంపిరి. ఆ ఖర్జూరములే వారందరికి భోజనము. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూరములు ఎంతో రుచికరమైన ఆహారమని కొనియాడిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పుట 6, ఘజ్వయే బనూ ఖురైజా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993).

మౌతా యుద్ధము హిజ్రి 8వ సంవత్సరము జమాది ఉల్ ఊలాలో జరిగింది. ఆ యుద్ధములో హజ్రత్ జైద్ (రజి) వీరమరణంను పొందెను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి కుటుంబ సభ్యులను పరామర్శించుటకు వెళ్ళినప్పుడు వారి కుమార్తే బాధతో, దు:ఖముతో రోదిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. అందుకు హుజూర్ (స) కూడ దు:ఖించిరి. అప్పుడు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఓ రసూలుల్లాహ్! మీరేమి చేస్తున్నారు? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చగా, హుజూర్ (స) హాజ షౌఖుల్ హబీబి ఇలా హబీబిహి అనగా ఇది ఒక మిత్రుడు తన ప్రియమైన మిత్రుని పట్ల చూపుతున్న ప్రేమ అని సమాధానమిచ్చిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 34, జైద్ హుబ్బుల్ హారిస్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

సహి బుఖారికి చెందిన మరొక కథనము గలదు. ఇప్పుడు వినిపించిన కథనము సహి బుఖారికి చెందినది కాదు. ఇది మరొక సంఘటన. సహి బుఖారి కథనానికి చెందినది. హష్షామ్ బిన్ అర్వా తన తండ్రితో ఈ విధముగా ఉల్లేఖించిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యమును తీసుకొని మక్కాకు బయలుదేరినారు. ఈ విషయం ఏదో విధముగా ఖురైష్‌లకు తెలిసింది. అప్పుడు అబూసుఫ్యాన్ బిన్ హర్బ్, హకీం బిన్ హిజామ్, బుదైల్ బిన్ వర్కా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యంను గూర్చి తెలుసుకొనుటకు మక్కా నుండి బయలుదేరి మర్రుజహ్‌రామ్ ప్రాంతము వరకు చేరుకొనగా వారికి హజ్ సమయంలో అరఫాత్ ప్రాంతంలో ఎగసిపడినట్లు మంటలు ఎగసిపడడం కనిపించాయి. ముర్రజహ్‌రాన్ మక్కాకు 5 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం. ఇక్కడ అనేక చెలిమలు, ఖర్జూరపు తోటలు గలవు. మొత్తానికి వీరు అక్కడికి చేరుకొనగా వారికి హజ్ సమయంలో అరఫాత్ ప్రాంతంలో ఎగసిపడినట్లు మంటలు ఎగసిపడడం కనిపించాయి. అందుకు అబూసుఫ్యాన్ ఇక్కడ ఏం జరుగుతుంది?. చూడడానికి అరఫాత్ మంటల వలే కనిపిస్తున్నాయి అని తన అభిప్రాయమును వెల్లడించగా, బుదైల్ బిన్ వర్కా బనూ అమ్రూ తెగవారి మంటల వలే గోచరిస్తున్నాయని తన అభిప్రాయమును వ్యక్తపరిచెను. అనగా ఖజ్అ తెగవారు. అందుకు అబూసుఫ్యాన్ అమ్రూ తెగవారి సంఖ్య ఇక్కడి సంఖ్య కంటే చాలా తక్కువేనని సమాధాన మిచ్చెను. అంతలోనే వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం కాపాలదారులు చూసిరి. వెంటనే ఆ ముగ్గురిని బంధించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశపెట్టిరి. ఆ సమయంలో అబూసుఫ్యాన్ ఇస్లాంను స్వీకరించెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు బయలు దేరుతూ ఇస్లామీయ సైన్యమును, దాని వీరోచితమును చూడటం కొరకు అబూసుఫ్యాన్‌ను అతని అనుచరులను కొండల మధ్య ఉన్న రహదారి అంచున నిలబెట్టమని హజ్రత్ అబ్బాస్‌ను ఆదేశించిరి. ఆ ఆదేశానుసారం హజ్రత్ అబ్బాస్ (రజి) వారిని ఆ కొండ చర్యల మధ్యలో దారి అంచున నిలబెట్టెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితో వివిధ తెగల సైన్యాలు బయలు దేరినాయి. సైన్యంలోని ఒక్కొక్క తెగ వారు అబూసుఫ్యాన్ ముందు నుండి వెళ్ళుచుండిరి. ఒక సైన్యము వెళ్ళుచున్నప్పుడు అబూసుఫ్యాన్ హజ్రత్ అబ్బాస్ (రజి)తో అబ్బాస్ వీరు ఎవరు అని అడుగగా, వీరు ఘిఫ్ఫార్ తెగకు చెందినవారని సమాధనమిచ్చెను. అందుకు అబూసుఫ్యాన్ ఘిఫ్ఫార్ తెగకు నాకు ఎలాంటి సంబంధం లేదనెను. ఆ తరువాత జుహైనా వారు వెళ్ళిరి. అబూసుఫ్యాన్ మరల అదే విధముగా అడిగి తెలుసుకొని వారితో నాకే సంబంధం లేదనెను. ఆ తరువాత సఅద్ బిన్ హుజైమ్ తెగ వారు వెళ్ళిరి. మళ్ళీ అడిగి తెలుసుకొని నాకే సంబంధం లేదనెను. ఆ తరువాత సులైమ్ వారు వెళ్ళిరి. అప్పుడు కూడ అదే విధముగా అడిగి తెలుసుకొని వారితో నాకేలాంటి సంబంధం లేదనెను. చివరికి అతని ముందు నుండి మరోక సైన్యం వెళ్ళగా ఈ సైన్యం ఎవరిది? నేను ఇంత వరకు ఇలాంటి సైన్యంను చూడలేదనెను. అందుకు హజ్రత్ అబ్బాస్ (రజి) ఇది అన్సార్‌ల సైన్యం, ఈ సైన్యానికి సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) నాయకుడు. వారి వద్దనే వారి పతాకము గలదని సమాధానమిచ్చిరి. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) గట్టిక ఓ అబూసుఫ్యాన్! ఈ రోజు విరోచితముగా పోరాడు దినము. నేడు ఖాబాలో యుద్ధం చేయుటకు అనుమతి గలదు. అందుకు అబూసుఫ్యాన్ ఓ అబ్బాస్! వినాశనకరమైన ఈ రోజు పోరాడు అదృష్టం లభించినచో ఎంతటి భాగ్యం లభించునో అని అనెను. అనగా నేను శత్రువు సైన్యంలో ఉన్నను లేదా ఇస్లాంను స్వీకరించినందున ముసల్మానుల వైపు నుండి పోరాడినచో బాగుండునని అర్థం. అంతలోనే మరొక సైనిక పటాలము అతని ముందు నుండి వెళ్ళెను. వారు ఇతర సైనికుల కంటే చిన్నగా ఉన్నారు. వారిలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉండిరి. హుజూర్ (స)కు తోడుగా ముహాజిర్లు కూడ ఉన్నారు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకం హజ్రత్ జుబైర్ బిన్ అవాహ్‌మ్ (రజి) వద్ద ఉండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూసుఫ్యాన్ ముందు నుండి వెళ్ళుచుండగా, అబూసుఫ్యాన్ ఇట్లనెను. సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఏమన్నాడో మీకు (స) తెలియదా? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) ఏమన్నాడు అని ప్రశ్నించిరి. అప్పుడు అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు అని తెలిపెను. వారు అన్న మాటాలను వినిపించెను. అందుకు హుజూర్ (స) సఅద్ మంచిగా మాట్లాడలేదు. నేడు అల్లాహ్ తాలా ఖానా కాబా వైభవాన్ని పెంచును. కాబా పై దుప్పటి కప్పబడును. ఎలాంటి యుద్ధం జరగదు అని సమాధానమిచ్చిరి. (సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఆయిన్ రకజన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం అర్రియాఅతు యౌముల్ ఫతహ్ హదీస్ 4280) (ముఅజముల్ బలదాన్, సంపుటి 4, పుట 247).

ఇదే విషయాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) విడమర్చి ఇలా తెలిపిరి. ఆ వివరణ ఇలా గలదు. సైన్యము మక్కా వైపు బయలు దేరుచుండగా ఇస్లాం సైన్యమును, దాని వైభవమును అబూసుఫ్యాన్‌కు చూపించుటకు అతనిని ఏదేని రహదారి అంచున నిలబెట్టమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ (రజి)ను ఆదేశించిరి. హజ్రత్ అబ్బాస్ (రజి) ఆ ఆదేశమును పాటించిరి. అబూసుఫ్యాన్ మరియు అతని మిత్రుల ముందు నుండి అరబ్‌కు చెందిన ఒక్కొక్క తెగలవారు వారి వారి సైన్యముతో ముందుకు బయలు దేరినారు. వీరు తమకు సహాయమును అందించెదరని మక్కావారు భావించుచుండిరి. అనగా ఈ తెగలవారు ముసల్మానులకు వ్యతిరేకముగా తమకు సహాయము చేయుదురని మక్కావారు భావించేవారు. కాని వారందరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నారు. కాని నేడు వారు అవిశ్వాసపు పతాకమును ఎగరవేయడం లేదు. నేడు కేవలం వారు ఇస్లాం యొక్క పతాకమును మాత్రమే ఎగరవేస్తున్నారు. వారి నాలుకలపై సర్వశక్తివంతుడైన దేవుని ఏకేశ్వరత్వపు నామపదజాలం మాత్రమే గలదు. మక్కా వారు ఊహించునట్లుగా వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలను తీసుకోవడం కోసం బయలుదరడం లేదు. వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తమ రక్తపు చివరి బొట్టు వరకు చిందించుటకు సిద్ధముగా ఉన్నారు. అంతేగాకా దేవుని దైవత్వంను, అతని ఏకత్వముము ప్రపంచములో చాటి చెప్పాలనే కుతూహలం వారిలో అధికముగా గలదు. ఒక సైనిక పటాలము తరువాత మరొక సైనిక పటాలము బయలు దేరసాగెను. అంతలోనే అశ్జఅ తెగవారి సైన్యము వెళ్ళెను. ఇస్లాంపైగల ప్రేమ, అందుకు త్యాగమగుటకు గల ఉత్సాహము వారి ముఖముల నుండి కనిపిస్తుండెను.

వారి నినాదాల నుండి బహిర్గతమవుచుండెను. అబ్బాస్! వీరెవరని అబూసుఫ్యాన్ అడిగెను. అశ్జఅ తెగ వారని అబ్బాస్ బదులిచ్చిరి. అబూ సుఫ్యాన్ ఆశ్చర్యముతో అబ్బాస్ ముఖము చూసి అరబ్ మొత్తంలో అందరి కంటే ఎక్కువ వీరే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు శత్రువులుగా యుండేవారు కదా అని అనెను. ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహము. అతడు కోరినప్పుడు వీరి హృదయములో ఇస్లాం ప్రేమ ప్రవేశించినదని అబ్బాస్ సమాధానమిచ్చెను. చివరగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ముహాజిర్లు, అన్సార్‌ల సైన్యము వెళ్ళినది. వీరు రెండు వేల సంఖ్యలో వుండిరి. తల నుండి పాదముల వరకు రక్షణ కవచములో మునిగి వుండిరి. హజ్రత్ ఉమర్ రజి వారి వరుసలను చక్కదిద్దుతు ఇట్లను చుండిరి. జాగ్రత్తగా అడుగులు వేయండి. పాదముల దూరము సమానంగా వుండ వలెను. ఈ అభిమానులలో, విశ్వసనీయులలలో ఇస్లాం పట్ల గల ఉత్సాహము, వారి సంకల్పము, వారి ఉద్రేకము వారి ముఖముల నుండి వెలువడుచుండెను. అబూ సుఫ్యాన్ వీరిని చూడగానే హతాశుడయ్యి, అబ్బాస్! వీరెవరు?అని అడుగెను. అందుకు వీరు ముహాజిర్లు, అన్సార్‌లు వీరి సైన్యములోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళుచున్నారని అబ్బాస్ బదులిచ్చెను. ఈ సైన్యమును ఎదురించు శక్తి ప్రపంచములో ఎవరికి వుండును? అని అబూసుఫ్యాన్ అనెను. అనంతరం అతడు హజ్రత్ అబ్బాస్‌తో ఇట్లనెను. నీ సోదరుని కుమారుడు నేడు ప్రపంచములో అందరి కంటే గొప్ప రాజు అయినాడని అబూసుఫ్యాన్ అనెను. ఇప్పటికి నీ హృదయ ద్వారములు తెరుచు కోలేదా? ఇది రాజరికము కాదు, ప్రవక్తృత్వము అని అబ్బాస్ అనిరి.సరే సరే ప్రవక్తృత్వమే అని అబూ సుఫ్యాన్ అనెను. ఈ సైన్యము అబూసుఫ్యాన్ ముందు నుండి వెళుచున్నప్పుడు అబూసుఫ్యాన్‌ను హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) చూసి నేడు ఖడ్గ బలముతో మక్కాలో ప్రవేశించుట ధర్మబద్ధమైనదని, ఖురైష్ జాతి నేడు అవమానించ బడునని పలికిరి. అబూ సుఫ్యాన్ ముందు నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళుతున్నప్పుడు అతడు గట్టిగా ఇట్లు అడిగెను. ఓ దైవ ప్రవక్తా! మీరు మీ జాతిని హతమార్చుటకు అనుమతించారా? ఇప్పుడిప్పుడే అన్సార్ నాయకుడు సాద్, అతని సహచరులు నేడు యుద్ధము సంభవించును. మక్కా పవిత్రత నేడు మమ్ములను యుద్ధము నుండి నివారించలేదు. ఖురైష్‌ను మేము కించ పరుస్తామని అనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు ప్రపంచములో అందరికంటే అధిక పుణ్యాత్ములు, అధిక దయామయులు, అత్యంత ఎక్కువగా బంధుత్వమును సలుపువారు. నేడు మీరు మీ జాతి హింసలను మరచి పోలేరా? అని విన్నవించుకొనెను. అబూసుఫ్యాన్ యొక్క ఫిర్యాదు, విన్నపమును విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ముహాజిర్లు కూడ చలించి పోయారు. మక్కా వీధులలో వీరిని కొట్టేవారు, ఇడ్చుకెళ్ళేవారు. పైగా వీరిని వీరి గృహాల నుండి, వీరి ఆస్థిపాస్తుల నుండి తరిమివేశారు. అయినా కూడ వీరి హృదయాలు మక్కా వారి కొరకు కరుణతో నిండిపోయెను. అందుకని ముహాజిర్లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్ ! మక్కా వారు మనపై చేసిన దాడులను, దౌర్జన్యాలను గూర్చి అన్సార్‌లు విన్నారు. కావున వారు ఖురైష్‌లతో ప్రతీకారం ఏ విధముగా తీసుకుంటారో అని భయం వేయుచున్నదని ఆందోళన చెందిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూసుఫ్యాన్‌తో ఇట్లనిరి. ఓ అబూసుఫ్యాన్! సాద్ చెప్పినది తప్పు. నేడు కరుణామయ దినము. నేడు అల్లాహ్ తఆలా ఖురైష్‌నకు, ఖానా కాబాకు గౌరవము ప్రసాదించును. అనంతరం వారొక వ్యక్తిని సాద్ వద్దకు పంపి తమ జెండా తమ కుమారుడైన ఖైస్‌కు ఇచ్చివేయుము. అతడు నీ బదులు అన్సార్ బృందమునకు నాయకత్వము వహించునని రాయబారంను పంపిరి. ఇలా హుజూర్ (స) మక్కా వారిని కూడ సంతోషపరచిరి. అన్సార్ హృదయములకు గాయము కలగకుండా కూడ చూచిరి. ఖైస్ మీద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అపార నమ్మకముండెను. ఎందుకనగా వారు బుద్ధిమంతులు, మంచి స్వభావికులైన నవయువకులు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లనిరి. ఖైస్ ఎంతో ఉత్తముడు. వారి మంచితనంను గూర్చి ఈ విధముగా చరిత్రలో లిఖించబడింది. చివరి రోజులలో హజ్రత్ ఖైస్‌ను పరామర్శించుటకు వారి స్నేహితులు, మిత్రులు, పరిచయస్తులలో కొందరు మాత్రమే వారి వద్దకు వచ్చేవారు, మరి కొందరు వచ్చేవారు కాదు. ఇందుకు గల కారణంను తమ మిత్రులలో కొందరిని అడిగి తెలుసుకోగా, వారు హజ్రత్ ఖైస్‌తో మీరు చాలా సుసంపన్నులు. హజ్రత్ ఖైస్ (రజి) చాలా ధనవంతుడు. అనేకులకు సహాయం చేసేవారు. అలా వారు(రజి) కష్టాలలో ఉన్న ప్రతి ఒక్కరికి అప్పులు ఇచ్చేవారు. ఎవరైన వారిని అప్పు అడిగినచో వెంటనే ఇచ్చేవారు. అలా నగరంలో అనేకులు వారి వద్ద అప్పులు తీసుకున్నారు. కావున బహుశా ఈ సమయంలో వారికి డబ్బు అవసరం ఉండి ఎక్కడ అప్పు తిరిగి ఇచ్చివేయమని అడుగుతారో అనే భయంతో వారు పరామర్శించుటకు వెళ్ళేవారు కాదు. అప్పు తీసుకున్న వారు ఎక్కడ అడుగుతాడో అని భయపడే వారు. ఈ విషయం వారి (రజి)కి తెలియగా వారు (రజి) ఓ...హో.....చాలా పెద్ద పొరపాటు జరిగింది. నేను అనవసరంగా నా మిత్రులను ఇబ్బందులకు గురి చేశానని భావించి, ఖైస్ వద్ద అప్పు తీసుకున్న వారందరి అప్పును ఖైస్ క్షమించి వేశాడని నగరం మొత్తం చాటింపు వేయించమని తమ ఇతర మిత్రులను కొరెను. ఫలితముగా వారిని పరామర్శించుటకు చాలా మంది వచ్చారు. దాంతో వాకి ఇంటికి ఉన్నటు వంటి మెట్లు విరిగిపోయాయి. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 341-343).

హునైన్ యుద్ధమునకు హువాజన్ యుద్ధమనే మరొక పేరు గలదు. మక్కా నుండి 30 మైళ్ళ దూరంలో మక్కా మరియు తాయిఫ్‌ల మధ్య ఉన్నటు వంటి ఒక లోయ ప్రాంతాన్ని హునైన్ అంటారు. హునైన్ యుద్ధము హిజ్రి 8వ సం॥ షవ్వాల్‌లో మక్కా విజయము తర్వాత జరిగింది. ఆ యుద్ధములో లభించిన శత్రు సామాగ్రిని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లలో పంచి పెట్టిరి. ఈ విషయము అన్సార్‌ల హృదయాలను గాయపర్చింది. ఈ విషయమును గూర్చిన ఒక వివరణ మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ శత్రు సామాగ్రిని ఖురైష్ మరియు అరబ్‌కు చెందిన ఇతర జాతుల వారి మధ్యలో పంచిపెట్టగా అన్సార్‌లకు ఏమియును మిగలలేదు. ఈ విషయం అన్సార్‌ల మనస్సులో చింతనను కల్గించెను. ఫలితముగా వారు ఈ విషయంపై చర్చించుకోసాగిరి. అలా వారిలో ఒకరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జాతి వారితో కలిసి పోయారు. మనలను మరిచిపోయారు అని కూడ అనెను. సంపదనంతయు ముహాజిర్లలోనే పంచిపెట్టెను అని కూడ అనెను. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి “ఓ దైవ ప్రవక్తా! ఈ తెగ వ్యక్తులు అనగా అన్సార్ తమ హృదయములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జాతి వారిలో మరియు అరబ్‌కు చెందిన ఇతర జాతుల వారిలోనే శత్రు సంపదను పంచిపెట్టారు, అన్సార్‌లకు ఏమియును మిగల్చలేదు అని మీ గురించి ఆలోచిస్తున్నారు” అని తెలిపెను. అందుకు హుజూర్ (స) ఓ సఅద్ ! ఈ విషయంలో నీ వైఖరి ఏమిటి? నీ అభిప్రాయమును తెలుపుము అని అడిగిరి. అందుకు వారు (రజి) ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నేను నా జాతిలో ఒక సభ్యుడిని మాత్రమే. నాకు అంతగా విలువ ఏముంటుంది? అని విన్నవించుకొనెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జాతిని ఈ ప్రాంతములో సమావేశ పరుచుమని సఅద్(రజి)కు సూచించిరి. అనగా అక్కడ ఒక విశాల ప్రాంగణం గలదు. కావున అందరిని అక్కడ ఏకం చేయమని ఆదేశించిరి. కావున హజ్రత్ సఅద్ (రజి) అక్కడి నుండి వెళ్ళిపోయి అందరిని ఆ ప్రాంగణంలోనే ప్రోగు చేసిరి. కొందరు ముహాజిర్లు కూడ అక్కడికి


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ


| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
| --- | --- |

దుఆ ఆశించువారు: Darga sb, jamat Ahmadiyya Vizag

చేరుకొన్నారు. హ్రజత్ సఅద్ (రజి) వారిని కూడ లోనికి పంపించిరి. ఆ తరువాత మరి కొందరు లోనికి ప్రవేశించగా వారిని సఅద్ (రజి) బయటికి పంపివేసిరి. అందరు గుమికూడగా హ్రజత్ సఅద్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి అన్సార్‌లందరు వచ్చారని తెల్పిరి. మరల కథకుడు ఇలా తెలిపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు చేరుకొని ముందుగా అల్లాహ్ తఆలాను కీర్తించిన తర్వాత వారిట్లనిరి. ఓ అన్సార్ తెగస్తులారా! మీకు ధనము లభించలేదని మీకు కొంత మేరకు అసంతృప్తి కలిగినట్లు నాకు వార్తలందినవి. నేను మీ వద్దకు వచ్చినప్పుడు మీరు మూర్ఖత్వంలో లేరా? అల్లాహ్ తాలా మీకు నా ద్వారా మార్గదర్శకం చేయలేదా?. మీరు ఆర్థికముగా వెనుకబడిలేరా? అల్లాహ్ తాలా మిమ్ములను సంపన్నులుగా మార్చలేదా?. పరస్పరం మీరు శత్రుత్వంను కల్గి ఉండేవారు కాదా? కాని అల్లాహ్ తాలాయే మీ హృదయాలలో ప్రేమాభిమానాలను నింపలేదా?. అందుకు వారందరు ఎందుకు కాదు? అని సమాధానమిచ్చిరి. అల్లాహ్ మరియు అతని ప్రవక్త అధికముగా ఉపకారం చేయువారు. గొప్పవారు అని సమాధానమిచ్చిరి. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అన్సార్ తెగస్తులారా! మీరు ఎందుకు నాకు సమాధానము నివ్వడం లేదు అని అడిగిరి. అందుకు వారు ఓ రసూలుల్లాహ్! మేము మీకు ఏమని సమాధానము నివ్వవలెను, వాస్తవానికి అనుగ్రహములు, ఉపకారములన్నియు అల్లాహ్ మరియు అతని ప్రవక్తలకే చెందునని విన్న వించుకొనిరి. హుజూర్ (స) మరల ఇట్లనిరి. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. ఒకవేళ మీరు కోరినచో ఇలా కూడ అనవచ్చును. అనగా మీరు దూషించబడిన స్థితిలో మా వద్దకు వచ్చారు. మేము మిమ్ము బలపరిచాము. మీ వారే మిమ్ములను వదిలేసారు, కాని మేము మీకు సహాయము నందించాము. మీ వారే మిమ్ములను వెడల గొట్టగా మేము మీకు రక్షణ కల్పించాము. మిమ్ములను మేము ఒక పెద్ద కుటుంబీకులుగా పొంది మాతో పాటు మిమ్ములను సోదరులుగా భావించాము అని అనినను అవి నిజమే అగును. ఆపై మీరు మీ విషయంలో సత్యవంతులని నిరూపిత మగుదురు. ఓ అన్సార్ తెగస్తులారా! ప్రాపంచిక అల్పమైన ధనము గురించి మీరు దుఃఖము నకు గురైనారా! నేను మీకు ఇవ్వకుండా వారికే ఇచ్చాను అని బాధ పడుచున్నారా?. నేను వారికి వారి మనస్సును సంతోషపెట్టుటకు మాత్రమే ఇచ్చాను. తద్వారా వారి తెగవారు ఇస్లాంను స్వీకరించెదరు. నేను మిమ్ములను ఇస్లాంకు అంకితం చేశాను. వారి విశ్వాసంను పటిష్టం చేయడం కోసం, వారి మనస్సును సంతోష పెట్టడం కోసం నేను వారికి ఇచ్చాను. మీ ఇస్లాంను నేను మీకు ఇచ్చాను. ఓ అన్సార్ తెగస్తులారా! ప్రజలు మేకలు, గొర్లు, ఒంటెలను తీసుకొని పోగా మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీసుకొని మీ ఇంటికి పోవుచున్నందుకు మీకు ఆనందం కలగడం లేదా! అనంతరం ఇంకా వారిట్లనిరి. ఎవరి హస్తములో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణమున్నదో అతని ప్రమాణముగా తెలుపుచున్నాను. వలస లేకున్నచో నేను అన్సార్‌లలోని ఒకనిగా వుండేవాడిని. ప్రజలు ఒక మార్గంలో నడుచుచున్నచో అన్సార్‌లు మరొక మార్గములో నడుచుచున్నచో నేను అన్సార్‌ల మార్గంలోనే నడుచుటకు ఇష్టపడుదును. ఓ అల్లాహ్! అన్సార్‌ను కరుణించుము. అన్సార్ కుమారులను, అన్సార్ కుమారుల కుమారులను కరుణించుము. కథకులు ఇట్లు తెలిపిరి. అప్పుడు అక్కడున్నటు వంటి అన్సార్‌లందరు రోధించడం మొదలు పెట్టిరి. ఎంతగా అనగా వారి గడ్డములు కన్నీటితో తడిసిపోయెను. మీరు పంచిపెట్టిన విధానం పట్ల మేము సంతోషంగా వున్నాము. మీరు మాకు సరిపోవుదురు అని తెలిపిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్ళిపోయిరి. అన్సార్‌లు కూడ అక్కడి నుండి వారి వారి గృహాలకు వెళ్ళిపోయిరి. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పుట 192-193, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1998), (ఇట్లిస్ సీరతున్నబవి పుట 408-409 దారుస్సలాం రియాజ్ హిజ్రి 1424) (సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 163, 175బాబ్ ఘజ్వ తాయీఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

హజ్జతుల్ విదా కొరకు మదీనా నుండి ప్రయాణము చేసి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్ ప్రదేశమునకు చేరుకున్నప్పుడు అక్కడ వారి పశువు తప్పి పోయెను. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హ్రజత్ అబూబకర్ (రజి)లకు కలపి ఒకే ఒంటే ప్రయాణం కొరకు ఉండెను. ఆ ఒంటె హ్రజత్ అబూబకర్ (రజి) సేవకుని వద్ద ఉండెను. కాని రాత్రి వేళ అది తప్పించుకొని పోయెను. హ్రజత్ సఫ్వాన్ బిన్ ముఅత్తల్ (రజి) బృందంలో అందరి కన్న వెనుక ఉండేవారు. వారు తమ వెంట ఆ ఒంటెను తీసుకొని వచ్చిరి. సామాగ్రియంతయు ఆ ఒంటేపై సురక్షితముగా ఉన్నది. అనగా తప్పిపోయియిన ఒంటెను వారు తీసుకవచ్చిరి. ఆ ఒంటెపై ఉన్న సామాగ్రి కూడ సురక్షితముగా ఉన్నది.

హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్‌కు ఈ విషయము తెలియగా తమ కుమారుడైన ఖైస్‌తో కలిసి వచ్చిరి. వారిద్దరికి కలిపి ఒకే ఒంటె వుండెను. దానిపై ప్రయాణమునకు కావలసిన ఆహార పదార్థములుండెను. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి, ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటి గుమ్మం వద్ద నిలబడి యుండిరి. అప్పటికే అల్లాహ్ తాలా తప్పిపోయినా హుజూర్ (స) గారి ఒంటెను తిరిగి రప్పించెను. ఆ తరువాత సఅద్ (రజి) వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! సామాగ్రితో వున్న మీ ఒంటె తప్పిపోయినదని మాకు తెలిసినది. దానికి బదులుగా మీరు మా ఈ ఒంటెను తీసుకోండి అని అనిరి. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అల్లాహ్ తఆలా ఆ ఒంటెను మా వద్దకు తీసుకొచ్చెను. అనగా తప్పిపోయినది దొరికినది. మీరిరువురు మీ పశువును తిరిగి తీసుకెళ్ళండి. మీరిద్దరికి అల్లాహ్ తఆలా శుభములు కలిగించుగాక!" అని దుఆ చేసిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 8, పుట 460, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) (కితాబుల్ ముఘాజి, సంపుటి 3, పుట 1093, బాబ్ హజ్జతుల్ ప్రచురణ ఆలిముల్ బెహ్రూత్ 1984).

హ్రజత్ ఉసామా బిన్ జైద్ (రజి) ఇట్లు తెల్పిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వారి కుమార్తే నా కుమారుడు చివరి క్షణాలలో ఉన్నాడు, కావున రాగలరని కబురు పంపిరి. అందుకు హుజూర్ (స) అల్లాహ్ తీసుకొనునది అల్లాహ్‌దే అగును, అతడు అనుగ్రహించునది కూడ అల్లాహ్‌దే అగును, ప్రతి అంశానికి అతని వద్ద ఒక నిర్ణయిత సమయం గలదు, కావున సంయమనంను పాటించుము, దేవుని ప్రీతిని కోరుమని సమాధానమిచ్చి పంపిరి. మరల వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రమాణం చేసి తన కుమారుడి వద్దకు రాగలరని కబురు పంపిరి. అందుకు హుజూర్ (స) బయలుదేరిరి, హుజూర్ (స)తో పాటు హ్రజత్ సఅద్ బిన్ ఉబాదహ్(రజి), హ్రజత్ మఅజ్ బిన్ జబల్ (రజి), హ్రజత్ ఉబై బిన్ కఅబ్ (రజి)లు, హ్రజత్ జైద్ బిన్ సాబిత్ (రజి)లతో పాటు మరి కొందరు అనుచరులు కూడ తోడుగా వెళ్ళిరి. హుజూర్ (స) వారి కుమార్తే గృహానికి చేరుకోగా ఆ బాలుడిని తీసుకవచ్చి హుజూర్ గారికి అందించడం జరిగింది. ఆ సమయంలో ఆ బాలుడు ప్రాణాలను వదులుచుండెను, ప్రాణాలు వదులుచున్న శబ్ధం స్పష్టముగా వినిపించు చుండెను. ఉస్మాన్ (రజి) " బహుశా పాత నీటి కూజాను తన్నినప్పుడు వచ్చునట్టి శబ్ధం వలే వచ్చుచున్నదని ఉసామా అన్నట్లుగా నాకు గుర్తున్నదని" తెలిపిరి. అనగా అలాంటి శబ్ధం శ్వాస తీసుకుంటున్నప్పుడు వచ్చెను. బాలుని ఆ స్థితిని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రోదించసాగిరి. హ్రజత్ సఅద్ (రజి) ఆ దృశ్యంను చూసి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం ఇది ఏమిటి? అని ప్రశ్నించిరి.

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

అందుకు హుజూర్ (స) ఇది అల్లాహ్ తాలా తన దాసుల హృదయాలలో కల్పించిన కరుణ అని సమాధానమిచ్చిరి. పైగా ఎవరైతే ఇతరులపై కరుణను చూపెదరో వారిపైనే అల్లాహ్ కూడ తన కరుణను చూపునని తెల్పిరి. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఖౌలున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం. ....హదీస్ 1284) ఇది కేవలం ఉద్రేకపూరితమైన భావన కాదు. ఇది కూడ అల్లాహ్ తాలా అనుగ్రహ ఫలితమే అనబడుతుంది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్‌హుమా ఇట్లు తెలిపిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్(రజి) ఒకసారి వ్యాధికి గురికాగా, వారిని పరామర్శించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ అందరు కలిసి వెళ్ళిరి. వారక్కడికి వెళ్ళినప్పుడు వారి కుటుంబీకుల గుంపును చూచి, వీరు మృతి చెందారా? అని అడిగిరి. ప్రజలు అధిక సంఖ్యలో గుమిగూడారు. చాలా తీవ్రమైన జబ్బు వారిది. కుటుంబ సభ్యులందరు ఏకమయ్యారు. కావున ఓ రసూలుల్లాహ్ ! ఇంకా మృతి చెందలేదని వారు బదులిచ్చిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరికి వచ్చి వారి పరిస్థితిని చూసి దుఃఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఏడుస్తుండగా చూసి ప్రజలు కూడ ఏడ్వడం మొదలు పెట్టిరి. అనంతరం వారిట్లనిరి. వినండి. చూడండి. కన్నీరు పెట్టుకోవడంతో అల్లాహ్ శిక్షించడు. తమ నాలుకను చూపిస్తు మృతునిని, అతని కుటుంబ సభ్యులను గట్టిగా మృతుని లక్షణములను తెలుపుతు ఏడ్వడం వలన శిక్షించును. (సహి బుఖారి కితాబుల్ జనాయిజ్, హదీస్ 1304)

గట్టిగా ఏడ్వడం తప్పు. మృతుడిని చూసినప్పుడు అలాంటి పరిస్థితులు ఎదురు కావచ్చును. లేదా హుజూర్ (స) వారిని గుర్చి దుఆ చేస్తుండవచ్చును. ఫలితముగా అలా రోదించసాగిరి. కాని ఇతరులు మాత్రం బహుశా వారి చివరి ఘడియలు అని భావించి రోధించసాగిరి. ఈ విషయాన్ని గ్రహించి హుజూర్ (స) రోధించకూడదని తెల్పిరి. రోధించడం తప్పు కాదు, కాని అరుస్తూ ఏడవడం తప్పు. దేవుని సృష్టి ధర్మం తన శక్తిని చూపినప్పుడు రోధించడం తప్పు. కావున అల్లాహ్ ప్రీతి కొరకు కన్నీరు కార్చినచో అల్లాహ్ కరుణించును. కాని గట్టిగా మృతునిపై పడుతూ లేస్తూ ఏడ్చినచో అది శిక్షకు కారణమగును. మొత్తానికి వారు ఆ సమయంలో మృతి చెందలేదు, కాని తీవ్ర అస్వస్థతకు గురైనారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఉన్నాము. అన్సార్‌కు చెందిన ఒక వ్యక్తి హుజూర్ (స) వద్దకు వచ్చిరి. ఆ అన్సారి హుజూర్ (స)కు సలాంలు తెల్పి వెనుకకు తిరిగి వెళ్ళిపోసాగెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అన్సార్ సోదరుడా! నా సోదరుడు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) పరిస్థితి ఎలా ఉన్నదని అడిగిరి. అందుకు అతడు బాగుగానే ఉన్నదని సమాధానమిచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీలో ఎవరు వారిని పరామర్శించుటకు వచ్చెదరు అని ప్రశ్నిస్తూ హుజూర్ (స) బయలు దేరుటకు నిలబడిరి. మేము కూడ హుజూర్ (స) వెంట నిలబడ్డాము. బహుశా మేము 10 మందికి పైగానే ఉన్నాము. మేము చెప్పులు వేసుకోలేదు, టోపీలు పెట్టుకోలేదు. చొక్కాలు వేసుకోలేదు. అనగా త్వర త్వరగా మేము హుజూర్ (స) ను అనుసరించాము. మరల ఇట్లనిరి. మేము ఎంత త్వరగా నడిచామనగా మేము చూస్తుండగానే హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఇంటికి చేరుకున్నాము. అప్పటి వరకు చుట్టు ప్రక్కల వారందరు వారిని పరామర్శించుటకు వారి వద్దకు చేరుకొనిరి. వారందరు వెనుకకు జరుగగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) కు తోడుగా వచ్చిన అనుచరులు వారి వద్దకు చేరుకొనిరి. ఇది సహి ముస్లిం కథనము. పైన తెలుపబడిన కథనము ఈ కథనము తరువాయి భాగమే.

(సహి ముస్లిం కితాబుల్ జనాయిజ్ బాబ్ ఫి ఇయాదతుల్ మరీజ్ హదీస్ 2138)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ హరామ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నా తండ్రి హరీర వండించమని నన్ను ఆదేశించెను. నేను హరీరను వండించాను. హరీర చాలా పేరుగాంచిన వంటకం. ఈ వంటకం పిండి, నెయ్యి, నీళ్లతో వండుతారు, మరి కొందరు పిండి, నెయ్యి, పాలతో వండుతారు. మొత్తానికి వారు అరబి నిఘంటువు ప్రకారం ఈ పదార్థాలను ఎంచుకున్నారు. మొత్తానికి వారిట్లనిరి. నేను నా తండ్రి ఆదేశము మేరకు హరీర వండించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవచ్చాను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో ఇంట్లోనే ఉన్నారు. హుజూర్ (స) ఇట్లనిరి. ఓ జాబిర్ ! ఇది మాంసమా? అని అడిగిరి. అందుకు నేను ఇది మాంసం కాదు అని, నా తండ్రి ఆదేశం మేరకు హరీరాను వండించానని, ఆ తరువాత మీకు పంపించాలని కోరగా నేను మీ వద్దకు తీసుకవచ్చానని సమాధానమిచ్చిరి. ఆ తరువాత నేను నా తండ్రి వద్దకు చేరుకున్నాను. అప్పుడు నా తండ్రి నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూశావా? అని నన్ను ప్రశ్నించిరి. చూశానని నేను సమాధానమిచ్చాను. అందుకు నా తండ్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిన్ను ఏమైన అడిగారా? అని మరల ప్రశ్నించెను. అందుకు నేను నా తండ్రితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఓ జాబిర్! ఇది మాంసమా? అని అడిగారని తెలిపాను. నా సమాధానం విన్న తరువాత బహుశా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మాంసము తినాలనే కోరిక కల్గి ఉండవచ్చును అని పలుకుతూ ఒక మేకను కోసి దాని మాంసంను కాల్చి, ఆ మాంసంను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఇచ్చిరమ్మని మరల నా తండ్రి నన్ను పంపెను. హజ్రత్ జాబిర్ (రజి) మరల ఇట్లనిరి. నేను ఆ మాంసంను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించాను. అందుకు హుజూర్ (స) ఓ అల్లాహ్! అన్సార్‌కు నా వైపు నుండి ప్రతిఫలమును అందించుము, ప్రత్యేకించి అబ్దుల్లాహ్ బిన్ అమ్రూ బిన్ హరామ్ మరియు సఅద్ బిన్ ఉబాదహ్‌లకు అని దుఆ చేసిరి. (అల్ ముస్తద్రికుల్ అలా సహీ అయిన్, సంపుటి 5, పుట 39-40, దారుల్ ఫికర్ 2001), (ఫతహుల్ బారి కితాబుల్ అత్‌అమహు సంపుటి 9, పుట 678, ఖదీమ్ కుతుబ్‌ఖానా కరాచి, )( జహాంగీర్ ఉర్దు లుఘత్, పుట 649, జహాంగీర్ బుక్స్ లాహెూర్)

హజ్రత్ అబూ ఉసైద్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. అన్సార్ కటుంబములలో ఉత్తమమైన కుటుంబము బనూనజ్జార్, అనంతరం బనూ అబ్దెఅష్‌హల్, అనంతరం బనూహారిస్ బిన్ ఖజ్రజ్, అనంతరం బనూ సాయిదహ్, అనంతరం అన్సార్‌ల తెగల వారందరు అని తెల్పిరి. ఇది విని హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మన పై ప్రాధాన్యనతిచ్చిరి అని తెలుపగా, మీకు కూడ చాలా మందిపై ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాధాన్యత నిచ్చిరని ప్రజలు వారి(రజి)కి గుర్తుచేసిరి. సఅద్ బిన్ ఉబాదహ్ ఇస్లాంలో గొప్ప వైభవం కల్గినవారు. సహి బుఖారిలో వీరిని గూర్చి వారు చాలా వివేకవంతులని, ఉన్నతులని గలదు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్ ......హదీస్ 3807)

హజ్రత్ అబూ ఉసయ్యద్ అన్సార్ (రజి) ఇలా సాక్ష్యమిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అన్సార్ కుటుంబీకులలో ఉత్తమమైన వారు బనూ నజ్జార్, తరువాత బనూ అబ్దుషహల్, మరల బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్, మరల బనూ సఅద, ఆ తరువాత అన్సార్‌లకు చెందిన ఇతర కుటుంబీకులందరు అని తెలిపిరి. కథకుడు అబూ సల్మా ఇట్లనెను.





హజ్రత్ ఉసయ్యద్ (రజి) ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ కథనమును వినిపించడం వలన నాపై ఆరోపణలు చేయుచున్నారు. ఒకవేళ నేను అబద్ధం పలుకుచున్నచో నా జాతి అయినా బనూ సాఅద నుండే నేను ప్రారంభించే వాడిని. ఈ విషయం హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) వరకు చేరగా, వారికి ఈ విషయం మింగుడు పడలేదు. పైన తెల్పిన కథనములో కూడ వారు ఈ విషయాన్ని వ్యక్తపరిచారు. వారిట్లనిరి. హుజూర్ (స) మమ్ములను చివరిలో ప్రస్తావించినారా?. నలుగురిలోనే మేము చివరి స్థానానికి చేరుకున్నామా? అని అనిరి. ఆ తరువాత మరల సఅద్ ఇట్లనిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళుచున్నాను. మీరు నా గాడిదను నా ప్రయాణం కోసం సిద్ధం చేయండని తెల్పిరి. అందుకు వారి సోదరుడి కుమారుడు సుహైల్ " మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటను ఖండించుటకు వెళ్ళుచున్నారా?" అని సఅద్‌ను ప్రశ్నించిరి. హుజూర్ (స) తెల్పిన క్రమమును అనవసరముగా మార్చుటకు వెళ్ళు చున్నారా?, వాస్తవానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే ఎక్కువ తెలిసిన వారు. ఆ నాలుగురిలో ఒకరిగా ఉండడం మీకు నచ్చడం లేదా? అని అడిగెను. అందుకు హజ్రత్ సఅద్ (రజి) గాడిదపై ఉన్న కట్లను విప్పివేయండని ఆదేశించిరి. పలితముగా ఆ కట్లను విప్పివేసిరి. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిలుస్సహాబ, హదీస్ 6425).

హషామ్ బిన్ ఉర్వ తమ తండ్రితో ఇట్లు తెలిపిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇట్లు దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నన్ను ప్రశంసకర్తునిగా చేయుము, నాకు వైభవము, గొప్పతనము ప్రసాదించుము. వైభవము, గొప్పతనము ఉత్తమ కార్యములు చేయకుండా లభించవు. మంచి పనులు చేయనిచో వైభవము లభించదు, గౌరవం దక్కదు. ధనము లేకుండా మంచి పనులు చేయలేరు. ఓ అల్లాహ్! కొద్ది ధనముతో నేను సంతృప్తి చెందలేను, ఆ ధనముతో నేను సరిగా ఉండలేను. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 461, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

మొత్తానికి వారు ఇలా దుఆ చేయుటకు గల కారణం వారికొక ప్రత్యేక విధానం గలదు. సహి ముస్లింకు చెందిన మరొక కథనము ఇలా గలదు. హజ్రత్ అబూ హురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. వారిట్లనిరి. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నేను నా భార్యను తప్పుడు పని చేస్తున్న స్థితిలో చూసినప్పుడు నలుగురు సాక్షులను ప్రవేశపెట్టనంత వరకు నేను ఆమేను శిక్షించకూడదా? అని అడిగిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిచ్చిరి. అందుకు వారిట్లనిరి. అలా ఎన్నడు జరుగదు. మిమ్ము సత్యముతో అవతరింప జేసిన ఆ దేవుని ప్రమానంగా తెల్పుచున్నాను. ఒకవేళ నా చేతికే చిక్కినచో నేను వెంటనే ఖడ్గముతో తీర్మాణం చేయుదును. ఎలాంటి సాక్ష్యమును గూర్చి నేను వెదుకులాడను. ఖడ్గముతో వారిని సంహరించెదను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలనుద్దేశించి ఇట్లనిరి. మీ నాయకుడు ఏమి అంటున్నాడో వినండి. అతడు చాలా పౌరుషం గలవాడు. మరల ఇట్లనిరి. నేను వారికంటే ఎక్కువ పౌరుషం గలవాడిని. మరల ఇట్లనిరి. అల్లాహ్ తాలా నాకన్న ఎక్కువ పౌరుషం గలవాడు. (సహి ముస్లిం కితాబుల్ లఅన్ హదీస్ 3763).

మరల ఇదే అంశంను గూర్చి ముస్లింకు చెందిన మరొక కథనము గలదు. ఆ కథనమును హజ్రత్ ముఘైరహ్ బిన్ షుఅబ్ (రజి) ఉల్లేఖించిరి. వారిట్లు తెల్పిరి. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదాహ్ (రజి) " ఒకవేళ నా భార్య పర పురుషుడితో సంబంధం కొనసాగిస్తుండగా నేను చూచినప్పుడు అతడిని నేను ఖడ్గముతో హతమార్చవచ్చునా? " అని పలికిరి. ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా హుజూర్ (స) అనుచరులతో మీరు సఅద్ పౌరుషంను తక్కువగా అంచనా వేయుచున్నారా? అని అడిగిరి. దేవుని ప్రమాణం! నేను వారి కంటే ఎక్కువ పౌరుషం గలవాడను, అల్లాహ్ నాకంటే ఎక్కువ పౌరుషం గలవాడు అని తెల్పిరి. అల్లాహ్ తాలా తన పౌరుషం వలనే ఎవరు కూడ చాటుగా గాని, నేరుగా గాని సిగ్గుమాలిన పనులు చేయకూడదని ఆదేశించాడు. అల్లాహ్ కంటె ఎక్కువ పౌరుషం గలవారు మరెవరు కూడ లేరు. అదే విధముగా అల్లాహ్ కంటే ఎక్కువగా మరెవరు కూడ క్షమించలేరు. అల్లాహ్ కంటే ఎక్కువ పౌరుషం గలవారు ఎవరు లేరు, అల్లాహ్ కంటే ఎక్కువ క్షమించువారు ఎవరు లేరు. ప్రాయశ్చిత్తమును ఇష్టపడును. క్షమాపణలను ఇష్టపడును. ఈ విషయాలలో ఎవరు కూడ అల్లాహ్‌ను మించిపోలేరు. మరల హుజూర్ (స) ఇట్లు తెల్పిరి. అందుకోసమే అల్లాహ్ తాలా శుభవార్తలను ఇచ్చువారిగా, భయపెట్టువారిగా ప్రవక్తలను అవతరింపజేశాడు. శుభవార్తలను ఇస్తారు, భయపెట్టుతారు. మరెవరు కూడ అల్లాహ్‌ను మించి పొగడబడడంను ఇష్టపడడు. అందుకోసమే అల్లాహ్ తాలా స్వర్గపు వాగ్దానమును చేశాడు. (సహి ముస్లిం కితాబుల్ లఅన్ హదీస్ 3764).

దేవుని స్మరణ, జపం చెడు నుండి రక్షించును. ఫలితముగా అల్లాహ్ తాలా స్వర్గపు వాగ్ధానం చేసెను. అనగా అల్లాహ్ తాలా శిక్షించుటలో తొందర చూపడు. మానవుడు నేను పౌరుషంతో తొందరపడ్డానని అంటూ ఉంటాడు. కాని అల్లాహ్ ప్రాయశ్చిత్తం చేసుకొనువారిని మన్నించును. కేవలం మన్నించడమే గాకుండా ఆపై వారిని అనుగ్రహించును. కావున హుజూర్ (స) ఇట్లనిరి. మీరు దేవుని సృష్టి ధర్మపు హద్దులను దాటకుము. దేవుడు నిర్దేశించిన హద్దులలో మాత్రమే ఉండుము.

ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ హదీసులో ఒక కథనమిట్లు గలదు. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి) ఇలా తెల్పిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇట్లనిరి. ఫలానా తెగవారి దానములను పర్యవేక్షించుము. కాని ప్రళయ దినమున నీ భుజమున బలిష్టమైన ఒంటెను మోయు పరిస్థితిని తెచ్చుకొనకుము. అది ప్రళయ దినమున రోధించకుండా చూచుకొనుము. అందుకు సఅద్ బిన్ ఉబాదాహ్ (రజి) ఇట్లనిరి. అలా అయినచో ఈ బాధ్యతను మరొకిరికి అప్పగించండి. ఫలితముగా హుజూర్ (స) ఆ బాధ్యతను వారికి అప్పగించలేదు. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 473, సఅద్ బిన్ ఉబాదాహ్, హదీస్ 22828, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1998). అనగా పర్యవేక్షణ హక్కును చెల్లించవలెను. న్యాయముగా వ్యవహరించవలెను. అవినీతికి పాల్పడరాదు. ఒకవేళ అవినీతికి పాల్పడినచో, అన్యాముగా వ్యవహరించినచో, దాని హక్కులను చెల్లించనిచో అది పెద్ద పాపము అవుతుంది. ప్రళయదినమున అందుకు సమాధానము ఇవ్వవలసి ఉంటుంది.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఆరుగురు అన్సార్ పవిత్ర ఖుర్‌ఆన్‌ను సమకూర్చిరి. వీరిలో ఒకరు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ కూడ వుండిరి. ( ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 503, జారియతు బిన్ మజ్మఅ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా ఈ సందర్భమును గూర్చి ఈ విధముగా తెల్పిరి.

"అన్సార్‌లో ప్రసిద్ధి చెందిన హుఫ్ఫాజ్‌ల పేర్లు ఈ విధముగా గలవు: ఉబాదాహ్ బిన్ సామత్ (రజి), ముఆజ్ (రజి), ముజమ్మిఉ బిన్ హారిస్ (రజి), ఫజాలా బిన్ ఉబైదహ్ (రజి), మస్లమ బిన్ ముఖల్లద్ (రజి), అబూ దర్దా (రజి), అబూ జైద్ (రజి), జైద్ బిన్ సాబిత్ (రజి), ఉబై బిన్ కాఅబ్ (రజి), హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి), ఉమ్మే వరఖా (రజి). " అనుచరులలో అనేకులు పవిత్ర ఖుర్‌ఆన్ ఖంఠస్తులు" అని చరిత్రలో వ్రాసియున్నది. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 430)

హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ గురించి ఇంకా కొంత సంక్షిప్త ప్రస్తావన మిగిలినది. వచ్చే ఖుత్బాలో ఆయా విషయములను ప్రస్తావింతును.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

(12వ పేజి తరువాత ) కబాబీర్ బృంధంతో హుజూర్ గారి భేటి 11 గంటల 50 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత బృంధ సభ్యులందరు కుటుంబాల వారిగా హుజూర్ అన్వర్‌తో కలసి ఒక ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు.

చదువుకునే విద్యార్ధులందరికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రేమతో పెన్నులను, చిన్న పిల్లలకు చాక్లేట్స్‌ను పంచిపెట్టారు.

గ్యాంబీయాకు చెందిన వ్యవసాయ మంత్రివర్యులు హుజూర్ గారితో భేటి:

కబాబీర్ బృంధంతో భేటి అయినా తరువాత హుజూర్ అన్వర్ తమ కార్యలయమునకు వెళ్ళారు. అక్కడ ప్రోగ్రాం ప్రకారం గాంబియా నుండి వచ్చిన అక్కడి వ్యవసాయ మంత్రివర్యులు ఉమర్-ఏ-జాల్వీ గారు హుజూర్ అన్వర్‌ను మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యమును పొందారు.

ఈ క్రమంలో హుజూర్ అన్వర్ వారితో గాంబియాకు చెందిన వ్యవసాయ శాఖ తన స్వయం ప్రాతిపత్తిపై కొనసాగుతుందా? అని అడిగి తెలుసుకొనగా, అందుకు మంత్రి వర్యులు ఇంకా స్వయం ప్రాతిపత్తిపై కొనసాగడం లేదని సమాధానం ఇచ్చారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు. గాంబియా తన జనాబా ప్రాతిపధికలో, విస్తీర్ణంలో చిన్న దేశం, కావున వ్యవసాయ పరంగా అది స్వయం ప్రాతిపత్తిని కల్గి ఉండవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గాంబియా అధ్యక్షుల వారిని ఉద్దేశిస్తూ ఇలా తెల్పిరి: మీరు ప్రణాళిక సిద్ధం చేయండి, పాకిస్తాన్ నుండి వ్యవసాయ విభాగంలో అనుభవం గలవారిని అక్కడికి పంపించ వచ్చును. వ్యవసాయ రంగంలో కూడ అధునాతన యంత్రాలను ఉపయోగించి లాభాలు ఆర్జించవచ్చును.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: గాంబియాలో మేము మీకు ఆదర్శవంతమైన గ్రామాలను ఏర్పాటు చేసి ఇచ్చెదము. ఒక విధముగా చెప్పదలచినచో గాంబియాలోని ఒక మారుమూల ప్రాంతములో ఈ ప్రణాళిక ఆచరించబడుతుంది. ఆయా ప్రాంతాలలో సూర్యరశ్మి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించడం కోసం పైపు లైన్‌లు వేస్తున్నారు. ఒక పెద్ద నీళ్ల ట్యాంక్‌ను నిర్మించడం జరుగుతుంది. వ్యవసాయ క్షేత్రం, యంత్రాల పరిరక్షణ, అందుకు తగిన శిక్షణ కార్యక్రమాలను నేర్పుటకు ఒక శాఖ పరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పటిష్టమైన రహదారులు, రహదారులకు ఇరువైపుల వీది దీపాలను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకవేళ మస్జిద్ లేకున్నచో ఆ ఆదర్శగ్రామంలో మస్జిద్‌ను కూడ నిర్మించడం జరుగుతుంది.

ఈ విషయంపై మంత్రి వర్యులు మాట్లాడుతు, నేను మిమ్ములను ఎంతో గౌరవప్రధమైన స్థాయిలో చూస్తున్నాను. జమాఅత్ అహ్మదియ్య వివిధ శాఖలలో గాంబియా దేశ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందిస్తుంది. మేము వాటికి ప్రాధాన్యత ఇచ్చెదము. ఆపై మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

మరల జల్సా సాలాన విషయమును చర్చిస్తూ మంత్రి వర్యులు ఇలా మాట్లాడిరి: జల్సా ఏర్పాట్లు, క్రమ శిక్షణ ఎంతో భాగున్నాయి. 30 వేలకు పైగ జనులు ఒకే ప్రాంతములో ఎంతో సురక్షితముగా కూర్చున్నారు. ఎలాంటి తగాదలు, గొడవలు ఎక్కడ కనిపించలేదు. ఇలాంటి ప్రశాంతవంతమైన వాతవరణంతో నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను ఇక్కడ చాలా విషయాలను నేర్చుకున్నాను. గాంబియాలో కూడ ఇలాగే జల్సాలను నిర్వహించగలరు. మేము కూడ ఈ విధముగానే నడుచుకుంటాము.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " ఇన్షా అల్లాహ్ నేను గ్యాంబీయా పర్యటణకు వచ్చెదను" అని తెల్పిరి.

మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో భేటి అయిన తరువాత తమ అభిప్రాయమును ఇలా తెల్పిరి: హుజూర్ అన్వర్ గారి జల్సా ప్రారంభపు ప్రసంగము ఎంతో ప్రభావితముగా, విజ్ఞాన భరితముగా ఉన్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు వాస్తవానికి మానవజాతికి ఆదర్శవంతులు. మంత్రివర్యులు జల్సా ఏర్పాట్లను చూసి కూడ చాలా ప్రభావితుడయ్యెను. మరల ఇలా తెల్పిరి: నేటి కాలంలో చిరునవ్వు చిందిస్తూ ఒకరు మరొకరిని పలుకరించడం అసాధరణమైన విషయం. అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధానం ఎంతో శ్రేయస్కరమైనది. అన్నపానియాలు ఏర్పాట్లు ఎంతో అమోఘం, బసచేయుటకు చేసిన ఏర్పాట్లు, అతిథులను జల్సా ప్రాంగణం వరకు తీసుకువెళ్ళి, తీసుకువచ్చే విధానం అద్భుతం. ఈ జల్సాలో పాల్గొన్న తరువాత రాబోయే జల్సాలో కూడ పాల్గొనాలని, జల్సాలలో పదే పదే పాల్గొనాలనే ఆకాంక్షను పెంచుతున్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు గాంబియాకు వచ్చి తమ శుభప్రధమైన పాదాలను మా దేశంలో మోపాలనేది నా బలమైన ఆకాంక్ష. నేను మాదేశం వెళ్ళిన తరువాత దేశ ప్రధానికి పూర్తి నివేధికను ఇస్తాను, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను గాంబియాకు ఆహ్వానించాలని కోరుతాను. ఇన్షా అల్లాహ్. హుజూర్ అన్వర్ గారిని రాష్ట్ర ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరుగుతుంది. రాష్ట్రం మొత్తం ప్రోటోకాల్ ప్రకారం హుజూర్ అన్వర్ పర్యటణ చేయుదురు.

మంత్రి వర్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయినా తరువాత ఎంతో హర్షం వ్యక్తం చేశారు. హుజూర్ అన్వర్‌తో కలిసిన తరువాత వారికి మనశ్శాంతి లభించినదని, హుజూర్ అన్వర్ గారి ప్రకాశవంతమైన ముఖమును వీక్షించడం ద్వారా మనస్సులో, మేథస్సులో ఒక అద్భుత అనుభూతి కల్గిందని కూడ వారు తెల్పిరి. మరల వారిట్లు తెల్పిరి: జమాఅత్ అహ్మదియ్య ఇమాం ప్రపంచమంతటికి ఖలీఫా అయినప్పటికి ఎంతో వినయంతో నడుచుకుంటున్నారు. ఇంతటి ప్రేమాభిమానంలు, విధేయత కల్గిన వ్యక్తి ప్రపంచ ప్రజలందరి నాయకులు, అధికారులు అని ఆలోచించినచో నమ్మశక్యం కావడం లేదు.

హుజూర్ అన్వర్ గారితో మంత్రి వర్యుల భేటి 12 గంటల 10 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో తీసుకునే భాగ్యమును కూడ పొందారు.

హేటి బృంధంతో హుజూర్ అన్వర్ భేటి:

గ్యాంబీయా దేశ మంత్రివర్యుల భేటి తరువాత 12 గంటల 15 నిమిషాలకు హేటి నుండి వచ్చిన అతిథుల బృంధంతో హుజూర్ అన్వర్ భేటి అయినారు.

హేటి నుండి వచ్చిన అతిథులలో గౌ॥ జోసెఫ్ ఫీరే రిచార్డ్ డుప్లాన్


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

గారు హేటి దేశ అధ్యక్షుల వారి ప్రతినిథ్యం వహిస్తూ జల్సాలో పాల్గొన్నారు. వారితో పాటు మరొక అతిథులు గౌ॥ ఈవెన్స్ సౌఫ్రాంట్ గారు, హేటి దేశ ధార్మిక వ్యవస్థ అధ్యక్షుల వారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

ఇరువురు అతిథులు జల్సా సాలాన ఏర్పాట్లను వీక్షించి ఈ ఏర్పాట్లు నమ్మశక్యం కాకుండా ఉన్నాయని తమ ఆశ్చర్యమును వ్యక్తపర్చారు. సేవకులందరిలో వినయ విధేయతలే కనిపించాయి. ఎంతో ఉత్తమమైన క్రమశిక్షణను కల్గి ఉన్నారు. నలువైపుల సోదరభావం పెంపొందినది. ఒకే చోట ఇంత మంది జనులు ఏకమైనా కూడ ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోలేదు. ఎలాంటి పరస్పర వాగ్వివాదములు జరుగలేదు. ప్రజలు భోజన సమయాలలో కూడ ఎలాంటి త్రోపులాటలు చేసుకోవడం కనిపించలేదు. వారిలో ఒకరు మరొకరికి తమపై ప్రాధాన్యత నిచ్చుకొనుచుంటిరి. మా ఈ ప్రయాణం అహ్మదియ్యత్ యొక్క వాస్తవిక ముఖమును మాకు చూపించినది. నేను జమాఅత్ అహ్మదియ్యను ఎంతో ప్రశంసిస్తున్నాను. ఈ ఒక్క జమాఅత్ ఇతర ధర్మాల వారితో కలసి పని చేయగలదని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా తెల్పిరి: మీరు జల్సాలో పాల్గోన్నందుకు మీకు కృతజ్ఞతలు. అందుకు అతిథులు హుజూర్ అన్వర్‌తో " మీరు మమ్ము జల్సాకు ఆహ్వానించినందుకు, మాకు అతిథి మర్యాధలు చేసి మమ్ము గౌరవించినందుకు మీకు ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము" అని సమాధానం ఇచ్చిరి.

హుజూర్ అన్వర్ గారు ఇలా తెల్పిరి: హేటిలో జమాఅత్ అహ్మదియ్య ఇంకా రిజిస్టర్డ్ కాలేదు. ప్రస్తుతం మీ ప్రభుత్వం ఈ విషయంను పరిశీలిస్తుంది. జల్సాలో 30 వేలకు పైగా ప్రజలు పాల్గొనడంను మీరు మీ కన్నులతో స్వయముగా వీక్షించారు. ప్రతి ఒక్కరు ఇతరులను చిరునవ్వుతో పలుకరించు కొనుచున్నారు. పరస్పరం ప్రేమానురాగాలతో కలసిమేలసి ఉన్న వాతవరణంను చూశారు. ఎలాంటి అల్లరులు, అలజడులు లేవు. ఒక ఐఖ్యతభావంను మీరు చూశారు. ప్రేమానురాగాలు, సోదరభావం, ఐఖ్యమత్యం, శాంతి సామరస్యతలు ఇవే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన, వాస్తవమైన బోధనలు.

హేటి ప్రధానమంత్రి ప్రతినిధి జోసెఫ్ పేరి రిచార్డ్ డుప్లాన్ తన అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: జల్సాలో పాల్గొనుటకు ముందు నాలో ఎన్నో భయాందోళలను ఉండేవి. వీరు ఎలాంటి ముసల్మానులు? అక్కడికి వెళ్లినచో వారు నన్ను ఏమి చేస్తారో? అని ఆలోచించేవాడిని. కాని జల్సాలో పాల్గొన్న తరువాత నాలో ఉన్నటువంటి భయాందోళనలు అన్ని దూరమైనాయి. ప్రతి ఒక్కరు సాధారణ పౌరులుగా, విశాల మనస్తత్వంతో ఉన్నారు. నలువైపుల సోదరభావపు వాతవరణం కనిపిస్తుంది. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారిని మర్యాద పూర్వకముగా కలసినప్పుడు వారి వద్ద కేవలం ఆధ్యాత్మికతకు చెందిన తేజస్సుయే గాకుండా ప్రపంచ పరిపాలనకు చెందిన ఎంతో విజ్ఞానం గలదని తెలుసుకున్నాను. భేటి అయిన సందర్భములో వారితో నాకు ఏదో అనుబంధము ఉన్నట్లు నాలో భావనలు కలిగాయి. నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్ధులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్ష్యమిస్తున్నది.

హేటి బృంధంతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 12 గంటల 25 నిమిషాల వరకు భేటి అయినారు. ఆ తరువాత బృంధ సభ్యులందరు హుజూర్ గారితో కలసి ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు. వీరి తరువాత కార్యక్రమము ప్రకారం ఫిలిప్పైన్ నుండి వచ్చిన బృంధ సభ్యులు 12 గంటల 30 నిమిషాల నుండి హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యారు.

**ఫిలిప్పైన్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ భేటి:**

ఫిలిప్పైన్ నుండి 5గురు సభ్యులు గల ఒక బృంధం జల్సా సాలాన యు.కేలో పాల్గొనుటకు వచ్చినది. వారిలో ముఖ్యులు ఒక కాంగ్రేస్ సభ్యులు, **సాలూదూర్ బిలారో** గారు, వారి శ్రీమతి, మరొక పాత్రికేయులు ఎలీనా అబెన్ గారు ఉన్నారు, ఎలీనా అబెన్ గారు అక్కడి ప్రముఖ పత్రిక మునీలా బుల్టేన్ యొక్క సీనియర్ కరస్పాండెంట్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు.

పాత్రికేయుడు అడిగిన ఒక ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా సమాధానం ఇచ్చారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో 13 సంవత్సరాల పాటు దౌర్జన్యమును భరించారు. కాని ఆ కాలంలో వారు (స) ఏ దౌర్జన్యానికి, ఏ దాడికి తిరిగి సమాధానం ఇవ్వలేదు. 13 సంవత్సరాల పాటు బాధలను అనుభవించిన తరువాత వారు (స) మదీనాకు వలస వెళ్లిరి. మక్కా అవిశ్వాసులు వారిని అక్కడ కూడ హింసించుటకు ప్రయత్నించారు. అందుకే వారు మదీనా వెళ్ళి ఇస్లాం ధర్మమును, ముసల్మానులను అంతమొందించాలనే ఆలోచనలతో అక్కడి ముసల్మానులపై దాడులు జరుపడం ప్రారంభంచారు. అప్పుడు వారి దాడులకు ప్రతి దాడులు చేయమని అల్లాహ్ తాలా ముసల్మానులకు అనుమతి నిచ్చెను. ఒకవేళ వారి దాడులకు ప్రతి దాడులు చేయనిచో వారు ప్రార్థన మందిరాలు, చర్చులను, యూదుల ప్రార్థన స్థలాలు మరియు మస్జిద్‌లను కూలగొట్టేవారు. అన్ని ధర్మాల వారి ప్రార్థన మందిరాలను కాపాడుకోవడం కోసం వారి దాడులను ఎదుర్కొనుమని అల్లాహ్ తాలా ముసల్మానులకు అనుమతి నిచ్చెను. తమపై జరుపే దాడులను ఎదుర్కొంటున్న సమయంలో మహిళలను, పిల్లలను, వృద్ధులను, ధార్మిక పండితులను హతమార్చకూడదని, చెట్లను నరికి వేయకూడదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు హితబోధ చేసేవారు.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: నేడు ప్రపంచములోని ఏ చిన్న దేశమైన, పెద్ద దేశమైన ఇస్లాం ధర్మముపై దాడులు చేయడం లేదు. అవి కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇతర దేశాలపై యుద్ధాలు చేయుచున్నాయి. కావున నేడు చేయునవన్ని కేవలం యుద్ధాలు మాత్రమే, అవి ఎంతకు జిహాద్ అనబడవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అవతరణ ఉద్దేశమును గూర్చి ఇలా తెల్పిరి: నేను రెండు పనుల కోసం అవతరించాను. ఒకటి ప్రజలు తమను సృష్టించిన దైవాన్ని గుర్తించి అతనితో అనుబంధమును పెంచుకొనునట్లు చేయడం, రెండవది ప్రపంచములో శాంతిని స్థాపించడం కోసం ప్రజలు ఒకరు మరొకరి హక్కులను చెల్లించునట్లుగా తీర్చిదిద్దడం.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పిరి: నేడు లిట్రేచర్స్ ద్వారా , మీడియా ద్వారా ఇస్లాంపై దాడులు చేయుచున్నారు. ఆ దాడులను కూడా ఈ మాధ్యామాల ద్వారనే ఎదుర్కొవలెను. అందుకే అహ్మదియ్య జమాఅత్ పవిత్ర ఖుర్‌ఆన్‌ను వివిధ భాషలలో అనువాదిస్తుంది. అధిక సంఖ్యలో లిట్రేచర్స్‌ను ప్రచురిస్తుంది. ఇస్లాంపై చేస్తున్న దాడులను మీడియా ద్వారానే తిప్పుకొట్టుటకు ప్రయత్నించి, స్వచ్ఛమైన ఇస్లాంను ప్రపంచానికి పరిచయం చేయుటకు ప్రయత్నిస్తున్నాము.


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహాము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 13 FEB 2020 Issue No. 7.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ పర్యటనలు:

" నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్దులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. "(హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ డుప్లాన్ గారు).

" జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు."

(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)

" ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం."

(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫేసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )

" జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. "

(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ ఫాస్టరు.)

(జులై 31, 2017. సోమవారం.)

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంభీయా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపర్స్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగీరీ మరియు దక్షణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తిన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహమూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయడైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. " అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. "

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు " వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. "

మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విధ్వాంసంను గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కబాబీర్ సదర్ ఖుద్ధాముల్ అహ్మదియ్య ( అహ్మదీయ యువకుల నాయకుడిని) ను ఉద్దేశించి ఇలా సలహా ఇచ్చిరి: కబాబీర్ జల్సా కార్యక్రమాలలో, నిర్వాహణ పనులలో యవకులను పాల్గొనునట్లు చేయగలరు. ఒక సదర్ గా యువకులను జల్సా విధులలో భాగస్వాములను చేయడం మీ బాధ్యత. జల్సా పనులలో వారిని చేర్పించాలి. యువకులను మనము ఏవిధముగా జల్సా కార్యక్రమాలలో, పనులలో భాగస్వాములము చేయగలము అనే విషయంపై కబాబీర్ అధ్యక్షుల వారితో చర్చించండి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విధముగా సూచించిరి: మీ యువకులు మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పేలా, క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలు చూసేలా, నా జుమా ప్రసంగాలు, ఉపన్యాసములను వినేలా వారికి శిక్షణ ఇవ్వగలరు.

(10వ పేజిలో చదువగలరు)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz